


16వ పేజీలో...

## జల సంరక్షణకు విస్తృతచర్యలు చేపట్టాలి

- వనమహోత్సవం లక్ష్యాలు అధిగమించాలి

-కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా



# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 09, ఆగస్టు 2025 16 పేజీలు

# సమాధవుతున్న.. సమతా జడ్జిమెంట్

## అస్థిత్వం కోల్పోతున్న ఐదో షెడ్యూల్



- అభివృద్ధి బలిపీఠంపై ఆదివాసీలు..
- పాలకులకు పట్టని ప్రపంచ ఆదివాసీ దినోత్సవం..
- ఆదివాసీల ఆవేదన అరణ్య రోధనేనా..
- ఖనిజాల కోసమే ఆదివాసీల హననం..?
- ఆదివాసీలకు శాపంగా మారిన సహజ వనరులు..
- కేంద్ర,రాష్ట్రాల దాడుల దాటికి దిక్కుతోచని స్థితిలో ఆదివాసీలు..
- ఆదివాసీల పై ధమనకాండ దేశంలో నిత్య కృత్యం..
- అధికారుల స్వార్థానికి మనుగడ కోల్పోతున్న మన్యం..
- ఆత్మరక్షణలో ఆదివాసీలు..

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త :** ప్రపంచ ఆదివాస దినోత్సవ వేడుకలంటూ కేవలం ఆగస్టు 9న మాత్రమే నానా హంగామా చేసే పాలకులు, పలు సంఘాల నేతలు ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన తరుణం ఇది. ఏజెన్సీ ప్రాంతానికి పాలకుడు ఆదివాసీనే అంటూ.. ఎన్నో చట్టాలు చెబుతున్నా... ఆ చట్టాల అమలుకు అడుగులు పడడం లేదనే బలమైన వాదన వినిపిస్తున్నా... ఏజెన్సీ ప్రాంత చట్టాలు నేటికీ కాగితపు చుట్టాలుగానే మిగిలి ఇనుప బీరువాల కౌగిలిలో బందీగా నిలిచాయన్నది కఠోర వాస్తవం. తమ స్వార్థం కోసం ఒక వైపు పాలక ప్రభుత్వాలు, అధికార యంత్రాంగం... మరో వైపు వలసలు మూలవాసుల పైన ముప్పేట దాడిని తీవ్ర తరం చేస్తున్నాయి.ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో మూలవాసులుయిన ఆదివాసీలను మ్యూజియంలో చూడాల్సి వస్తుంది.ఈ క్రమంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పాలకుల ముందున్న అనేక ప్రశ్నల పైన ప్రత్యేక వార్త కథనం..

2 లో..



2 లో..

# సోదరీ సోదరుల బంధానికి ప్రతీక.. రాఖీ

**హన్మకొండ బ్యూరో,ప్రభాతవార్త**

ఈ ఏడాది రాఖీ పండుగ ఎంతో విశిష్టమైనది, అరుదైనది.. ఎందుకో తెలుసా?ప్రతి ఏడాది శ్రావణ పౌర్ణమి రోజు రాఖీ పండుగగా జరుపుకుంటారు. ఈ రోజును సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతీకగా భావిస్తారు. ఈ రక్షా బంధన్ పండుగను ఆగస్టు 9వ తేదీ దేశవ్యాప్తంగా జరుపుకోనున్నారు. అయితే ఈసారి ఆస్ట్రాలజీ ప్రకారం కొన్ని దశాబ్దాల తర్వాత ఈ ఏడాది రాఖీ పండుగ 2025 రోజున అరుదైన మహా సంయోగం ఏర్పడబోతుందట. 1930 తర్వాత ఈ ఏడాది 2025లో రాఖీ పండుగ రోజు ఏర్పడనుందట. వివరంగా చెప్పాలంటే 1930 ఏడాది ఎలాంటి యోగం అయితే ఉందో ఈ ఏడాది కూడా అలాంటి యోగమే ఏర్పడతుందట. అలాగే.. ఈ ఏడాది రాఖీ పండగ రోజు ఇతర శుభ యోగాలు కూడా ఉన్నాయని పండితులు



16వ పేజీలో...

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య

## జిల్లా పోలీస్ కార్యాలయంలో రాఖి వేడుకలు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో డిపిఓ స్టాఫ్, ఇతర మహిళా పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్‌కు రాఖి కట్టి వేడుకలను



16వ పేజీలో...

## సమాధి అవుతున్న సమతా జడ్జిమెంట్..

(మొదటి పేజీ తరువాయి..)

**అస్థిత్వం కోల్పోతున్న ఐదో షెడ్యూల్..**

భారత రాజ్యాంగంలో మొత్తం 12 షెడ్యూల్స్ ఉంటే అందులో రెండు షెడ్యూల్స్ ఆదివాసీ ప్రాంతాలను గుర్తించాయి.అవే 5, 6 షెడ్యూల్స్. ఆర్టికల్ 242(1) ప్రకారం ఐదవ షెడ్యూల్ కింద పేర్కొన్న రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్, తెలంగాణ. ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీలకు ప్రత్యేకమైన రాజ్యాంగ రాజ్యాంగ రక్షణలు కల్పించబడ్డాయి. ప్రత్యేక పరిపాలన అధికారం కలిగిన షెడ్యూల్ ప్రాంతాలపై పాలకుల నిర్లక్ష్యపు నీలి నీడలు కమ్ముకున్నాయి. పాలక ప్రభుత్వాలు షెడ్యూల్ చట్టాలు అయిన 1/70, పెసా వంటి చట్టాలను పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం గమనార్హం.ఇదే స్థానిక అధికారులకు వరంగా మారింది.

**వలసలతో ఏజెన్సీ ప్రాంతంలో పెరుగుతున్న ముప్పు..**

మూలవాసుల పైన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఒక వైపు ప్రత్యక్ష దాడులకు దిగుతుంటే మరో వైపు గిరిజనేతరుల వలసలు ఆదివాసీల మనుగడగ శాపంగా మారుతున్నాయి.గిరిజన చట్టాలు అమలుకు నోచుకోకపోవడంతో లక్షలాది ఎకరాల గిరిజనుల భూములు వలసవాదుల అన్యాక్రాంతం అయ్యాయి.కేవలం భూములు మాత్రమే కాదు, ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాల పైన, సామాజిక, రాజకీయ హక్కుల పైన దాడులు జరుగుతున్నాయని ఇప్పటికే మేధావులు,న్యాయ వ్యవస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కలవర పెడుతున్న ఏజెన్సీ వైద్యం..**

ఆధునిక ప్రపంచంలో విద్యకు,వైద్యానికి ఉన్న ప్రాధాన్యత దేనికి లేదనేది అక్షర సత్యం.కానీ ఈ రెండు గిరిజన ప్రాంతంలో ఎప్పటికీ అందని ద్రాక్షనే. అత్యవసర పరిస్థితులలో వైద్యం అందక ఆదివాసీలు తను చాలించిన ఘటనలు నేటికీ నిత్య కృత్యమే... అధికారుల నిరక్ష్య ధోరణితో ఏజెన్సీ ప్రాంతాలలో పోషకాహార సమస్య వెంటాడుతోంది. ఈ క్రమంలో వచ్చిన అనారోగ్య సమస్యల కారణంగా మాతా శిశు మరణాల సంఖ్య పెరిగి ఆదివాసీల భవిష్యత్తు మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుంది.

**గిరిజన విద్య మిధ్యేనా..**

ఏజెన్సీలో విద్యా వ్యవస్థ నిద్రావస్థలోనే ఉందనేది ఆధునిక సమాజం జీర్ణించుకోలేని నిప్పులాంటి నిజం.ప్రపంచం అంతా నాణ్యమైన నైపుణ్యంతో కూడిన సాంకేతిక విద్య కోసం పరుగెడుతూ ఉన్నారు.కానీ ఆదివాసీ ప్రాంతంలో మాత్రం ఆశల ఓనమాలకు నోచుకోని చిట్టి చేతులు ఎన్నో ఉన్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో అక్కడక్కడ పాఠశాలలు ఉన్నా అక్కడ అరకొర నాసికరమైన విద్య దొరుకుతోంది. ఒక విధంగా చెప్పాలంటే వయోజన విద్య ద్వారా అక్షరాస్యులను చేసినట్టు గానే ఏజెన్సీలో విద్యావ్యవస్థ ఉంది. ఏజెన్సీ ప్రాంతంలో విద్యాభివృద్ధికి బలమైన పునాదులు వేయాల్సిన ప్రభుత్వాలు,అధికారుల ఒంటెద్దు పోకడలతో ఆదివాసి గుడేలలో బాలకార్మిక వ్యవస్థ రోజురోజుకీ పెరుగుతోంది.ఆదివాసుల శ్రేయస్సు కోసం ఆర్థిక అభివృద్ధి,విద్యా అభివృద్ధి, ఉద్యోగాల కోసం ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టి కృషి చేయాలనీ భారత రాజ్యాంగం ఆర్టికల్స్ 15(4),16(4),16(4ఎ),46,243డి, 243టి, 244,335 లలో ఆదేశించింది. ఆదివాసులకు మేలు చేయడానికి ఏ చట్టాన్ని అయినా పక్కన పెట్టి ఆదేశాలు జారీ చేయొచ్చు అని రాజ్యాంగం లోని ఐదో షెడ్యూల్ అంటోంది.విటన్నిటిని గురించి పాలకులను ప్రశ్నించే శక్తి ఆదివాసీల్లో రాకుండా చేయడానికే పాలక,ప్రతి పక్షాలు ఆదిమ తెగలకు విద్య అందకుండా ప్రయత్నం చేస్తున్నాయని మేధావులు అంటున్నారు.

**ఆదిమతెగలకి మౌలిక సదుపాయాల మాటేంటి..**

అటవీ, కొండ ప్రాంతాల్లో ఉండే ఆదిమతెగలు రోడ్లు,త్రాగు నీరు, సాగు నీళ్ల లేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు.రోడ్డు మార్గాలు, రవాణా సదుపాయాలు లేక అనారోగ్య సమస్యలు వస్తే జోలే కట్టి మోసుకొని వెళ్తున్నారు. అభివృద్ధి పేరుతో ఆదివాసులను నిర్వాసితులను చేస్తూ ఉన్నారు.ఆ అభివృద్ధి ఫలాలను ఆదివాసులకు అందడం లేదని అడవి బిడ్డలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేటికీ ఆదివాసీ గూడెల్లో కూడు, గూడు,గుడ్డ లేనివారు అనేకం ఉన్నారంటే... ఇండియా అభివృద్ధి చెందుతోందనే మాట అర్థం లేనిదవుతుంది.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించే వేల కోట్ల రూపాయలు ప్రక్క త్రోవ పడుతున్నాయి. ఆదివాసీల అభ్యున్నతికి నిధుల కేటాయింపు కాగితాలపై లెక్కలు... కాకి లెక్కలేనని...అనే ప్రజల ప్రశ్నలకు సమాధానం లేదు.

**ఖనిజాల కోసమే గిరిజన గూడాలపై కర్కశకత్వమా..?**

దేశంలో ఎక్కడా లేని విధంగా ఐదు, ఆరు షెడ్యూల్ ప్రాంతాల్లో సహజ వనరులు నిక్షితమై ఉన్నాయి. దేశాన్ని తెల్ల దొరలు దోచుకుంటే వారి అనంతరం స్వదేశీ పాలకులు ఆదివాసీలను దోచు కుంటున్నారని బుద్ది జీవులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివాసీ ప్రాంతాల్లో సుమారు 95 రకాల సహజ వనరులు ఉన్నాయి. లక్షల కోట్ల రూపాయలు విలువ చేసే సహజ సంపద ఆదివాసీల పాదాల కింద ఉన్నది.కానీ ఏనాడూ ఆదివాసీలు వాటిని తోడుకోవడానికి ఇష్టపడలేదు. ప్రకృతి ఆరాధకులు అయిన ఆదివాసులు దానికి ఎప్పుడు హాని తలపెట్టలేదు. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ లకు ఆ సంపద కట్ట బెట్టడానికి అక్కడున్న ఆదివాసుల పైన ఎంతో క్రూరంగా దాడులు చేయడం పైన మానవ హక్కుల నేతలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఆపరేషన్ కగార్ లక్ష్యం అక్కడున్న ఆదివాసీలను అంతం చేయడమే అని ఆదివాసీ సంఘాలు, లెఫ్ట్ పార్టీలు సైతం విమర్శలు గుప్పించాయి.ఆదివాసుల పోడు భూముల వలన పర్యావరణం దెబ్బ తింటోంది అని ఆందోళన వ్యక్తం చేసిన సోకాల్డ్ పర్యావరణ వేతలు సహజ వనరుల పేరుతో ప్రకృతి విధ్వంసం చేస్తూ ఉంటే ఎందుకు నోరు మెదపడం లేదని ఆదివాసీ సంఘాలు ప్రశ్నిస్తున్నా... సమాధానం లేదు.మావోయిస్టుల పేరుతో ఆదివాసీల పైన మారణ హోమం సృష్టిస్తూ ఉన్నారని మండిపడుతున్నారు.రాబోయే రోజుల్లో ఆదివాసులను కాపాడుకోక పోతే పర్యావరణం దెబ్బతినడమే కాదు, ఈ మానవ మనుగడకు పెను ప్రమాదం తప్పదని ప్రపంచ మేధావులు ఘోషిస్తున్నారు... ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీల ఆత్మ ఘోష పాలకులు అర్థం చేసుకొని వారి సర్వతో ముఖాభివృద్ధికి పాటు పడాలని అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పాలక ప్రభుత్వాలను ప్రజలు కోరుతున్నారు..

## సోదరీ సోదరుల బంధానికి ప్రతీక రాఖీ

(మొదటి పేజీ తరువాయి..)

చెబుతున్నారు.ఈ రాఖీపండుగ రోజున లక్ష్మీ నారాయణుడిని పూజించి రాఖీ కడితే శుభ ఫలితాలు ఉంటాయని చెబుతున్నారు. పంచాంగం ప్రకారం ఈ ఏడాది రాఖీ 2025 శ్రావణ పౌర్ణమి తిథి ఆగస్టు 8వ తేదీన మధ్యాహ్నం 2.12 గంటలకు ప్రారంభం అవుతుంది. అనంతరం ఆగస్టు 9న మధ్యాహ్నం 1.24 గంటలకు శ్రావణ పౌర్ణమి తిథి ముగుస్తుంది. కాబట్టి రాఖీ పండుగను ఆగస్టు 9వ తేదీన నిర్వహించుకుంటారు. ఇక ఆగస్టు 9 రాఖీ పండుగ రోజున సౌభాగ్య యోగం కూడా ఏర్పడనుంది.ఇది ఆగస్టు 9వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఉంటుంది. అనంతరం శోభన యోగం ఏర్పడుతుందట. అంతేకాకుండా ఆగస్టు 9వ తేదీన ఉదయం 5:47 గంటల నుంచి మధ్యాహ్నం 2:23 గంటల వరకు సర్వార్థ సిద్ధి యోగం ఉంటుంది. మరోవైపు శ్రవణ నక్షత్రం సైతం మధ్యాహ్నం 2:23 గంటల వరకు ఉంటుంది. ఇవన్నీ గమనిస్తే 95 ఏళ్ల తర్వాత రాఖీ పండుగ ఒకే తేదీ, ఒకే రోజు, ఒకే సమయం, ఒకే నక్షత్రం, ఒకే యోగాలు ఏర్పడటం గమనార్హం. కాబట్టి ఈ ఏడాది అత్యంత శుభ యోగాల్లో రాఖీ పండుగ 2025 నిర్వహించుకోనున్నారు. ఇక రాఖీ కట్టడానికి ఆగస్టు 9వ తేదీ ఉదయం 5.21 నుంచి మధ్యాహ్నం 1.24 గంటల వరకు శుభ సమయం. ఈ సమయంలో రాఖీ కడితే శుభ ఫలితాలు ఉంటాయి.రాఖీ కట్టేటప్పుడు ఎన్ని ముడులు వేయాలంటే?రాఖీ పౌర్ణమి రోజు సోదరి తన సోదరుడికి రాఖీ కట్టేటప్పుడు మూడు ముడులు మాత్రమే వేయడం శుభప్రదం అని చెబుతారు. అందులో మొదటి ముడి తన సోదరుడికి దీర్ఘాయుష్షు ప్రసాదిస్తుందని. రెండో ముడి రాఖీ కట్టిన సోదరికి దీర్ఘాయుష్షు అందిస్తుందని. ఇక మూడో ముడి వారి అనుబంధంలో మాధుర్యాన్ని పెంచుతుందని నమ్మకం.

## మంత్రి దృష్టికి అవినీతి ఉద్యోగి వివరాలు..!

**-జిల్లా ప్రజాప్రతినిధితో ఆరా తీసిన మంత్రి..**

**-త్వరలో విచారణ చేపట్టే అవకాశం..!**

**-శివయ్య ఆశీష్షులతో వేటుపడాలని కోరుతున్న పలువురు..**

కాళేశ్వరం, ఆగస్టు 8, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయంలో విధులు నిర్వర్తిస్తున్న కీలక ఉద్యోగిపై వస్తున్న 'వార్త' కథనాల పట్ల రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆరా తీసినట్లు సమాచారం. ఇట్టి విషయం పట్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు, జిల్లా ప్రజాప్రతినిధి వివరాలు అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది. పవిత్ర పుణ్యక్షేత్రంలో విధులు నిర్వర్తిస్తు ఇంతటి అవినీతికి పాల్పడిన సదరు ఉద్యోగి వాలకం పట్ల మంత్రి కొండా సురేఖ సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా ఇట్టి విషయమైన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్తున్నట్లు సమాచారం. ఏది ఏమైనా కానీ ఇలాంటి ఉద్యోగి తీరు పట్ల క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణ జరిపి వేటుపడేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## వృద్ధురాలు హత్య కేసు ఛేదన

**-వివరాలు వెల్లడించిన జగిత్యాల జిల్లా డీఎస్పీ రఘుచందర్**



కొడిమ్యాల, ప్రభాతవార్త:

ఇటీవల జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన మేనేని ప్రేమలత భర్త మురళీధర్ రావు 67 సంవత్సరాలు కులం వెలమ వృద్ధురాలు బుధవారం రోజున రాత్రి హత్యకు గురికాగా హత్యకు గల వివరాలు శుక్రవారం రోజున కొడిమ్యాల పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో జగిత్యాల డిఎస్పి రఘు చందర్ వివరాలు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే మృతురాలు ప్రేమలతను అదే గ్రామానికి చెందిన సురభి రఘునందన్ రావు తండ్రి తిరుపతి రావు వయస్సు 48 సంవత్సరాలు కులం వెలమ అనే వ్యక్తి పాత కక్షల కారణంగా హత్య చేసినట్లు డి.ఎస్.పి రఘు చందర్ తెలిపారు. మృతురాలు నేరస్తునికి అత్తమ్మ వరుస అవుతుందని నేరస్థుడు రఘునందన్ రావు కనిపిస్తే మృతురాలు అతన్ని బూతు మాటలు తిట్టేదని ఈ విషయంపై గతంలో పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ జరిగినట్లు పంచాయతీలో పెద్దమనుషులు నేరస్థుడుదే తప్పు అని మృతురాలు ప్రేమలతకు క్షమాపణ చెప్పించినట్లు తెలియజేశారు. మరల అదేవిధంగా నిందితుడు రఘునందన్ రావు ను మృతురాలు తిట్టడంతో నేరస్థుడు మృతురాలిపై కక్ష పెంచుకొని ఆమెను చంపితేనే నా సమస్య తీరుతుందని నిర్ణయించుకుని సమయం కోసం వేచి చూస్తూ ఈనెల 6వ తేదీ బుధవారం రోజున మృతురాలు ప్రేమలత తన అవసర పనుల నిమిత్తం జగిత్యాలకు వెళ్లి తిరిగి నాచుపల్లి గ్రామంలోని బస్టాండ్ లో దిగి తమ ఇంటికి వెళుతుండగా అదే సమయంలో నేరస్థుడు తన పౌల్ట్రీ ఫార్మ్ వద్దకు నడుచుకుంటూ వెళుతున్న సమయంలో మృతురాలు మళ్లీ అతడిని తిట్టడంతో ఆగ్రహానికి గురై పాత గొడవలను మనసులో పెట్టుకొని మృతురాలిని చంపాలని అక్కడే గల కర్రతో ఆమెపై దాడి చేయడంతో పాటు బండరాయిని మృతురాలిపై వేసి చంపినట్లు అనంతరం రోడ్డుపై నుండి లాక్కొని వెళ్లి ఇంటి ముందు గల నీళ్ల లేని బావిలో పడేసినట్లు డీఎస్పీ రఘు చందర్ తెలియజేశారు. నిందితుని వద్ద నుండి రక్తపు మరకల బనియన్, ప్యాంట్, చెప్పులు, మొబైల్ ఫోన్, హీరో ఫ్యాషన్ ప్లస్ ద్విచక్ర వాహనం ఏపీ 15 క్యూ 5708, దాడి చేసిన కర్రను స్వాధీనం చేసుకున్నట్లు తమ వివరాలలో తెలిపారు. ఈ సమావేశంలో మల్యాల సిఐ నీలం రవి, కొడిమ్యాల ఎస్సై సందీప్ స్టేషన్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గుండె పోటుతో యువకుడు మృతి

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన కొండపాక మహేష్ గుండెపోటుతో మరణించాడు. మహేష్ పరకాల ఆర్‌డిఓ ఆఫీస్ లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి. ఆఫీస్ ముగిసిన తర్వాత ఇంటికి చేరుకున్న మహేష్ కు ఛాతీ నొప్పి రావడంతో అనుమానంతో హన్మకొండ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతుండగా రాత్రి 10.30 గంటల సమయంలో మరణించాడు. మహేష్ మరణవార్త విని కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తీవ్ర విషాదం చెందారు. మహేష్ స్నేహపూర్వకంగా ఉండే వ్యక్తి అని, అతని మరణం వారి కుటుంబ సభ్యులకు తీరని లోటని గ్రామస్తులు తెలిపారు. మహేష్ కు భార్య, రెండేళ్ల కుమారుడు, ఐదు నెలల కుమార్తె ఉన్నారు. స్థానికులు గ్రామస్తులు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పెద్దలు కుదిర్చిన పెళ్లి ఇష్టం లేక యువతి ఆత్మహత్య

చొప్పదండి ప్రభాత వార్త:

పెద్దలు కుదుర్చిన పెళ్లి ఇష్టం లేని ఒక యువతి ఆత్మహత్యకు పాల్పడింది పోలీసులు స్థానికులు అందించిన వివరాల ప్రకారం చొప్పదండి పట్టణానికి చెందిన వనపర్తి సంధ్య కు పెద్దలు పెళ్లి నిశ్చయం చేశారు మరో వారం రోజుల్లో పెళ్లి ఉండగా ఆ పెళ్లి ఇష్టం లేక యువతి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది యువతి తండ్రి కనకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు

# అర్ధరాత్రి కూలిన ఇల్లు

## -తృటిలో తప్పిన పెను ప్రమాదం

## -అప్రమత్తమైన బాధిత కుటుంబం

*నల్లబెల్లి ఆగస్టు 8 ప్రభాతవార్త*

అర్ధరాత్రి ఆపై వర్షం కురుస్తూ కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో ఇంటి పైకప్పు నుండి మట్టి పెళ్ళా రాలడంతో ఏదో ప్రమాదం జరుగుతుందని గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆరు బయటికి చేరుకోవడంతో ఇల్లు పూర్తిగా కూలింది. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు పెను ప్రమాదం నుండి బయటపడిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికులు బాధితుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన భాషబోయిన భాస్కర్ గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది ఇదే రోజు రాత్రి సుమారు రెండు గంటల సమయంలో మట్టి పెల్ల వారు నిద్రిస్తున్న మంచంపై పడడంతో భయాందోళనకు గురైన



బాధిత కుటుంబం అప్రమత్తమై కుటుంబ సభ్యులను తీసుకొని ఆరు బైటికి వచ్చిన కాసేపటికి పెంకుటిల్లు పైకప్పు గోడలతో సహా పూర్తిగా కూలిపోయింది. ఈ ఘటనలో ప్రాణ నష్టం జరగకపోవడం పట్ల బాధిత కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సంఘటనతో గ్రామస్తులు ఒక్కసారిగా భయాందోళనకు గురై చాలాసేపటి తర్వాత తేరుకున్నారు . ఈ సంఘటనను ముందుగానే గమనించి అప్రమత్తమైన బాధితులకు ఇలాంటి గాయాలు కాకపోవడంతో పాటు ప్రాణం నష్టం జరగకపోవడం గమనర్వం. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బాధ్యత కుటుంబానికి ఎలాంటి జాప్యం చేయకుండా ఇందిరమ్మ పథకంలో భాగంగా డబల్ బెడ్ రూమ్ ఇల్లు త్వరితగతిన నిర్మించి ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.. సంఘటనా స్థలాన్ని సందర్శించిన రెవెన్యూ అధికారులు గురువారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి నేలమట్టమైన ఇంటి సంఘటనను తెలుసుకున్న తాసిల్దార్ ముప్పు కృష్ణ ఆర్ ఐ కార్తీక్ తో పాటు సిబ్బందిని నేలమట్టమైన ఇంటిని సందర్శించేందుకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆర్ఐ కార్తీక్ తో పాటు సిబ్బంది నేలమట్టమైన ఇంటిని సందర్శించి బాధితులను వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు ఈ సంఘటనను విచారణ చేపట్టి నివేదికలను జిల్లా కలెక్టర్కు ప్రభుత్వము నుండి ఆర్థిక సహాయం అందే విధంగా పంపించినట్లు ఆర్ఐ తో పాటు సిబ్బంది పేర్కొన్నారు.




## ఘనంగా వరలక్ష్మీ వ్రత వేడుకలు

*నల్లబెల్లి ఆగస్టు 8 ప్రభాతవార్త*



శ్రావణమాసం లో వచ్చే చివరి శుక్రవారాన్ని వరలక్షి ్మ శుక్రవారం గా పేర్కొంటూ మహిళలు వరలక్షి ్మ వ్రతాన్ని ఘనంగా నిర్వహిస్తారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాలలో మహిళలు వరలక్షీ ్మ వ్రతాన్ని పూజలను ఘనంగా నిర్వహించుకున్నారు అనంతరం సమీపంలోని దేవాలయాలకు వెళ్లి దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయాలలో వరలక్షీ ్మ వ్రతాన్ని ఆచరించి మహిళలు ఒకరికొకరు వాయినాలు పసుపు కుంకుమలను ఇచ్చిపుచ్చుకున్నారు. పాడి పంటలు సమృద్ధిగా ఉండి ప్రజల ఆరోగ్యం ఉండాలని అదేవిధంగా ఎవరు ఆర్థిక ఇబ్బందులకు లోను కాకుండా ఆ వరలక్షి ్మ దేవిని కోరినట్లు మహిళలు పేర్కొన్నారు.. మొత్తంగా మండలంలోని అన్ని గ్రామాలలో వరలక్షీ ్మ వ్రత వేడుకలు ఘనంగా జరిగాయి.

## ప్రయాణికులు బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*దుగ్గొండి, ఆగస్టు 8, ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రయాణికులకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నర్సంపేట డిపో నుండి ముద్దునూరు నుండి నందిగామకు బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, నర్సంపేట మండల అధ్యక్షుడు కత్తి కిరణ్‌గౌడ్, నాయకులు వేముల ఇంద్రదేవ్, బైరి మురళి, పాల్వాయి రవి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

*నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణంలో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటిని పూర్తి చేయాలని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పేరాల యుగేందర్, ప్రజాపురం దామోదర్‌లు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని మాదన్నపేట రోడ్డును అభివృద్ధి చేయాలని ప్రభుత్వ సామాజిక వైద్యశాల అభివృద్ధి సలహా కమిటి సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను అభివృద్ధిలో భాగస్వాములను చేయాలని అన్నారు. కూరగాయల మార్కెట్‌లను పునరుద్ధీకరణ చేయాలని వీటితో పాటు అనేక సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని కోరారు.



## యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రైవేటు డీలర్లు

*నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త*

ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం యూరియాను తక్కువ శాతం సరఫరా చేయడంతో పలువురు ప్రైవేటు డీలర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం సరఫరా చేసే యూరియాలో వరంగల్ జిల్లాకు సంబంధించి 60 శాతం మార్క్‌ఫెడ్ ద్వారా సొసైటిలకు ఇస్తుందని మిగతా 40 శాతం యూరియాను ప్రైవేటు డీలర్లకు కేటాయించగా అవి ఎందుకు సరిపోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరంగల్ జిల్లాకు 100 టన్నులు కేటాయిస్తే 350 మంది డీలర్లకు పంచితే కనీసం ఒక డీలర్ ఒకంటికి ప్రతి సారి పంపే కోటా నుంచి వంద బస్తాలు కూడా రాకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. సొసైటిలకు మార్క్‌ఫెడ్ ఒక యూరియా బస్తాకు రూ255కు డెలివరి చేస్తే సొసైటీలు రూ. 290కి విక్రయిస్తున్నారు. అదేవిధంగా ప్రైవేటు డీలర్లు ఒక బాస్తను రూ.300 నుంచి 350 రూపాయలకు విక్రయిస్తున్నారు. రేటు పెంచి విక్రయిస్తున్నప్పటికి రైతులు యూరియా కోసం ఎంతో ఇబ్బంది పడుతున్నారు. నిత్యం గ్రామాలలో రైతులతో సంబంధాలు ఉన్న డీలర్లకు ఎక్కువ మొత్తంలో యూరియా కేటాయిస్తే రైతులకు సేవచేసే అవకాశం ఉంటుందని పలువురు డీలర్లు అంటున్నారు. సొసైటిల ద్వారా పంపిణి చేసే యూరియా బస్తాలను రైతులు ఒకేసారి 20 నుంచి 30 బస్తాలు కొనుగోలు చేసి నిల్వ ఉంచుకోవడం వలన మిగతా చిన్న సన్నకారు రైతులకు బస్తాలు దొరకడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి ప్రైవేటు డీలర్లకు ఎక్కువ మోతాదులో యూరియాను కేటాయిస్తే గ్రామాల్లోని రైతులకు ఉపయోగపడుతుందనే భావన వ్యక్తం చేస్తున్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణి

*చెన్నారావుపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త*



మండల కేంద్రం చెన్నారావుపేటలో బాధిత కుటుంబానికి దాతలు బియ్యం పంపిణి చేశారు. గ్రామానికి చెందిన పిట్టల ఉప్పలయ్య ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు దాతలు స్పందించి వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు మారెల్లి కుమారస్వామి, చింతకాయల లక్ష్మినారాయణ, కంకల కుమారస్వామి, కోరె కుమారస్వామి, మైదం మహేందర్, అలువాల ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

*దుగ్గొండి, ఆగస్టు, 8, ప్రభాతవార్త*



ఈ వర్షాకాలంలో మన ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పల్లేదావఖాన తహసీల్దార్ పృధ్వీరాజ్ అన్నారు. మండలంలోని చలపర్తి గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. కాల్చి చల్లార్చిన నీరు త్రాగాలన్నారు. మన ఇంటి చుట్టు గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పగిలిన పెంకులు, సీసాలు, కొబ్బరిచిప్పలు టైరుముక్కలు ఉంచుకోవద్దన్నారు. సీజనల్ వ్యాదులపై తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం భుజ్జమ్మ, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాచినపల్లి సీతారామచంద్రస్వామి ఆలయంలో వరలక్ష్మివ్రత పూజలు

*దుగ్గొండి, ఆగస్టు 8, ప్రభాతవార్త*

మండలంలోని నాచినపల్లి గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయంలో వరలక్ష్మివ్రత పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు పూలతో అమ్మవారిని పూజిస్తారు. బాగా వర్షాలు కురిసి చెరవులు సమృద్ధిగా నిండి రైతుల పంటలు బాగా పండాలని దేవున్ని వేడుకున్నారు. అనంతరం వాయినాలు ఇచ్చుకున్నారు. పూజారులు రమేష్‌మూర్తి, నాగేందర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

# శ్రీనుబాబుకు రాఖీ కట్టిన ఏఎంసీ ఛైర్‌పర్సన్

మల్హర్‌రావు, ఆగస్టు 8, ప్రభాతవార్త
టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్, మంత్రి శ్రీధర్‌బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీనుబాబుకు శుక్రవారం కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య, కొయ్యూరు మాజీ ఉపసర్పంచ్ మమతలు ముందస్తుగా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ..భారతీయ సంస్కృతిలో అన్న, చెల్లెల్ల బంధం ఎంతో పవిత్రమైనదని, రాఖీ పండు ఈ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు. రాఖీ పండుగతో ప్రతి ఇంటీ సంతోషం, ఆనందం వెల్లివిరియాలని కోరారు. అన్నలు, చెల్లెలు రక్షించేలా సమాజాన్ని రక్షించేలా మనమందరం కలసికట్టుగా ముందుకు సాగాలని కోరారు. రాఖీ పండుగ సందర్భంగా ముందస్తు రాఖీ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.



-ఏఎంసీ ఛైర్‌పర్సన్‌కు శ్రీనుబాబు సన్మానం

ఇటీవల నూతనంగా మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా పంతకాని తిరుమల-సమ్మయ్యలు నియమకమైన సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా డైరెక్టర్‌లు తిరుపతి రావు, రమేష్, శ్రీనివాస్‌లను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతు సంక్షేమానికి పాటు పడాలని, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వారితో పాటు జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ కోట రాజబాపు గౌడ్, ఐజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్, పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కొయ్యూరు మాజీ ఉపసర్పంచ్ మమత, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటీసీలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలి

-గ్రామాల్లో దుర్గంధం వెదజల్లకుండా చూడాలి

-జిల్లా పంచాయతీ అధికారిణీ శ్రీలత

కాటారం, ఆగస్టు 8, ప్రభాతవార్త



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయతీ అధికారిణీ శ్రీలత అన్నారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. పంచాయతీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, కావున గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రాంతాలలో డ్రైనేజీలు, రోడ్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ సిబ్బందితో క్లోరినేషన్ చేపట్టాలని, అదేవిధంగా దోమలు ప్రబలకుండా ఫాగింగ్ యంత్రంతో స్ప్రే చేయించాలని అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే గ్రామ పంచాయతీ వరంగా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారిణీగా బాధ్యతలు చేపట్టి కాటారం గ్రామ పంచాయతీకి మొదటి సారి రావడంతో డిపిఓ శ్రీలతను కాటారం గ్రామ పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్ శాలువాతో సన్మానించారు. వారి వెంట గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం, ఆగస్టు 8, ప్రభాతవార్త
కాటారం మండలంలో పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శుక్రవారం పరామర్శించారు. బయ్యారం గ్రామంలో ఇటీవలె హఠణ్మారనం పొందిన జాగిరి శరత్ కుటుంబాన్ని, గారెపల్లి, ఎర్రగుంటపల్లిలో గుర్రాల నరసింహులు దంపతులు రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొంది ఇంటికి వచ్చిన వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా గారెపల్లిలో మేకల అశోక్(అప్పి) లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారని తెలిసి వారిని పరామర్శించారు. కాటారం గ్రామంలో ఇటీవల మరణించిన నాయిని లచ్చయ్య కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వారి వెంట బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మాజీ ఎంపిటీసీ తోట జనార్దన్, పూర వెంకటేశ్వర రావు, కొంగోర్ల వెంకటస్వామి, గాలి సదువలి, ఉప్పు సంతోష్, కొండపర్తి రమేష్, జక్కు శ్రవణ్, వంగల రాజేంద్ర చారి, చీమల వంశీ, ఎండి మున్వర్, గంట శ్రవణ్, బోడ తిరుపతి, తైనేని సతీష్, పైడాకుల మహేందర్, మానెం రాజబాపు, బొడ్డు సుధాకర్, కాటారపు రాజమౌళి, శ్రీరాముల రజనీకాంత్, పాగు రజాకర్, పొడేటి లింగయ్య, గంట సమ్మయ్య, జిముడా వంశీ, ఎండి జమీర్, ఎండి సిరాజ్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న పుట్ట మధు

కాటారం, ఆగస్టు 8, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రమైన గారెపల్లిలో బిఆర్ఎస్ నాయకులు ముక్తి తిరుపతి నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో శుక్రవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా ముక్తి తిరుపతికి పుట్ట మధు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మాజీ ఎంపిటీసీ తోట జనార్దన్, పూర వెంకటేశ్వర రావు, కొంగోర్ల వెంకటస్వామి, గాలి సదువలి, ఉప్పు సంతోష్, కొండపర్తి రమేష్, జక్కు శ్రవణ్, వంగల రాజేంద్ర చారి, చీమల వంశీ, ఎండి మున్వర్, గంట శ్రవణ్, బోడ తిరుపతి, తైనేని సతీష్, పైడాకుల మహేందర్, మానెం రాజబాపు, బొడ్డు సుధాకర్, కాటారపు రాజమౌళి, శ్రీరాముల రజనీకాంత్, పాగె రజాకర్, పొడేటి లింగయ్య, గంట సమ్మయ్య, జిముడా వంశీ, ఎండి జమీర్, ఎండి సిరాజ్‌తో పాటు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

-కాటారం తహశీల్దార్ ఏ.నాగారాజు

-ఎంజెపి బాలుర పాఠశాల తనిఖీ

కాటారం, ఆగస్టు 8, ప్రభాతవార్త



విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు అన్నారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని ఎంజెపి బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న తీరును పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులకు అందిస్తున్న త్రాగునీరు, బాత్రుమ్స్, టాయిలెట్స్‌లను పరిశీలించి పలు సూచనలు చేశారు. పాఠశాలలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడూ వండిన ఆహారంపై మూతలు పెట్టాలన్నారు. అదేవిధంగా భోజనం వండే ముందు ఒకటికి రెండు సార్లు ఆహార సామాగ్రిని చూసుకొని నిర్ధారించుకున్న తర్వాతనే ఆహారాన్ని వండాలని సూచించారు. ముఖ్యంగా ఇలాంటి సామాగ్రిని వంటవారికి అందించే ముందు వార్డెన్‌లు కూడా వారికి తగు జాగ్రత్తలు, సూచనలు చేయాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తహశీల్దార్ నాగరాజుతో పాటు మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ఎన్.వెంకన్న, రెవెన్యూ, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

## భూ ఆక్రమణదారులపై కేసు నమోదు..!

కాటారం, ఆగస్టు 8, ప్రభాతవార్త
కాటారం మండలంలోని ఇబ్రహీంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పోతులవాయి శివారులో గల భూమిని దౌర్జన్యంగా ఆక్రమించడానికి ప్రయత్నం చేసిన చీటి దేవేందర్, సిద్ధం రాజబాబులపై కాటారం పోలీసులు కేసు నమోదు చేశారని బాధితులు సిద్ధం చంద్రయ్య, సిద్ధం సాయికుమార్ శుక్రవారం ప్రకటనలో ఆరోపించారు. బాధితుల వివరాల మేరకు..పోతులవాయి శివారులో ఉన్న రెండు ఎకరాల వారసత్వ భూమిని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న క్రమంలో దైవదర్శనాల నిమిత్తం తిరుపతికి వెళ్లగా ఇదే అదునుగా భావించిన చీటి దేవేందర్, సిద్ధం రాజబాబు అనే ఇద్దరు వ్యక్తులు భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేశారన్నారు. దైవదర్శనం ముగించుకొని తిరుపతి నుండి వచ్చాక జరిగిన సంఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఇరువురిని విచారించి సదరు వ్యక్తులపై వేర్వేరుగా కాటారం ఎస్సై కేసులు నమోదు చేయడం జరిగిందని బాధితులు తెలిపారు.

## కాళేశ్వర ఆలయంలో ఘనంగా వరలక్ష్మీ వ్రతం

కాళేశ్వరం, ఆగస్టు 8, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో శ్రావణమాసంను పురస్కరించుకొని శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో పవిత్రమైన శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతంను పురస్కరించుకొని సామూహిక వరలక్ష్మీ వ్రతాల కార్యక్రమాన్ని ఆలయ అధికారులు మహిళలచే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.వారికి దేవస్థానం వారు పూజా సామాగ్రి అందజేశారు. అనంతరం భక్తులకు, మహిళలకు అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో క్షుద్ర పూజల కలకలం..!

-భయాందోళనకు గురైన భక్తులు, ప్రజలు

కాళేశ్వరం, ఆగస్టు 8, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో గుర్తుతెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు నిర్వహించారు. పసుపు, కుంకుమ, నిమ్మకాయలు, గుమ్మడికాయతో పాటు నల్లటి కోడిని బలి ఇచ్చిన ఆనవాళ్లు కనిపించాయి. ఈ తతంగం అంతా పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవస్థానానికి 100 మీటర్ల దూరంలో జరుగడంతో గ్రామస్తులు అటుగా వెళ్లే భక్తులు భయాందోళనకు గురయ్యారు.

# గీతాంజలి చైర్మన్ దంపతులకు ఉపాధ్యాయ బృందం సన్మానం

నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త

నర్సంపేట పట్టణంలో ని గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేముల పల్లి సుబ్బారావు జయశ్రీ దంపతుల ను గీతాంజలి డిజి ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మిధున్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు ఉచితంగా విద్య అందిస్తు, ఖానాపురం, నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించి పలు సామాజిక సేవా కార్యక్రమాలు



చేపడుతున్నందుకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం గౌరవ డాక్టరేట్ ను సుబ్బారావుకు అందజేశారు. అనంతరం పాఠశాల ఇన్చార్జి గుడిపాటి సౌజన్య మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో విద్యాసంస్థలు నెలకొల్పి ఎంతో మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తు ప్రయోజకులను చేశారని అన్నారు. అదేవిధంగా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తు , పేద విద్యార్థులకు ఉచిత విద్య అందిస్తున్న డాక్టర్ వేముల పల్లి సుబ్బారావు భవిష్యత్తులో ఇలాంటి పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని లు గుడిపాటి జాగృతి, ఆస్మా, శ్రీలక్ష్మీ , కుండె అనిత, మంగ కోమల, కావ్య, దేవిక,రాధిక, ప్రతిభ,వేదా, దేవి, నాగ లక్ష్మి, ఆంకీ , అతుల , ప్రియాంకా, వాజీత, రజిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

ఖానాపురం, ఆగస్టు 8, ప్రభాతవార్త



మండలంలోని బుధరావుపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఇటీవల మృతి చెందిన షేక్ యాకూబ్ అలీ, షేక్ జమాల్‌బి కుటుంబ సభ్యులను మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. అనంతరం మండలంలోని రాగంపేట గ్రామ మాజీ వార్డు మెంబర్ కొండ శ్రీనివాస్ తల్లి కొండ ఉప్పలమ్మ మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పెద్ది పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ బాధ్యులు, యూత్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీ ఎన్నిక

**-జిల్లా అధ్యక్షునిగా మాలోత్ నవరాం నాయక్**

మహముత్తారం, ఆగస్టు 8, ప్రభాతవార్త

లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమానికి లంబాడి హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు దసురాం నాయక్, రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ రాజేష్ నాయక్, కార్యనిర్వాహక అధ్యక్షులు అజ్మీర సమ్మయ్య, రాష్ట్ర కార్యదర్శి లావిద్య హరిబూషన్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షునిగా మాలోత్ నవరాం నాయక్, ఉపాధ్యక్షునిగా అజ్మీర వేణు నాయక్, ప్రధాన కార్యదర్శిగా నానావత్ రాజేందర్ నాయక్, గౌరవ అధ్యక్షునిగా జాటోత్ వర్తి నాయక్, జిల్లా యూత్ అధ్యక్షునిగా బానోత్ రాజేందర్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా ఆలోత్ రుబీన్ నాయక్‌లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో కొర్ర జగపతి నాయక్, జాటోత్ రాజారాం నాయక్, దన్ను నాయక్, హట్కార్ రాములు నాయక్, నూనావత్ ధన్‌సింగ్, లావుడ్య తిరుపతి నాయక్, జరుపుల హతీరాం నాయక్, కొర్ర రఘురాం నాయక్, జగ్గు నాయక్ తదితరులు ఉన్నారు.



## వరలక్ష్మీ నమోస్తుతే

**-ఘనంగా వరలక్ష్మీ వ్రత వేడుకలు**

**-వాయినాలు ఇచ్చిపుచ్చుకున్న మహిళలు**

కాటారం, ఆగస్టు 8, ప్రభాతవార్త



ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, వ్రతాలు, వాయినాలతో శ్రావణ శుక్రవారం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వరలక్ష్మీ వ్రతాలను మహిళలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమార్చనలు, అమ్మవారి నామస్మరణ, దీపకాంతులతో వెలుగొందాయి. ముత్తైదువలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. అమ్మవార్లకు ఒడి బియ్యం సమర్పించారు. శ్రావణ మాసం వరలక్ష్మీ సందర్భంగా ఆలయాలు విశేషాలంకరణలు, దీపకాంతులతో వెలుగొందాయి. దీంతో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది.

## అనురాగ వారధి..రాఖీ

**-సోదరసోదరీమణుల అనుబంధానికి ప్రతీక**

**-పుట్టింటికి చేరుతున్న ఆడబిడ్డలు**

**-అన్నదమ్ములకు రాఖీ కట్టి మురిసిపోయే పండుగ**

**-నేడు రాఖీ పౌర్ణమి..**

కాటారం, ఆగస్టు 8, ప్రభాతవార్త



అనురాగ వారధి రాఖీ పండుగ. జన్మనిచ్చిన అమ్మ..జీవితాన్ని ఇచ్చిన నాన్నను తమ సోదరుల్లో చూసుకుంటూ సోదరీమణులు సంబరపడతారు. ఏటా శ్రావణమాసంలో పౌర్ణమి రోజు రాఖీని జరుపుకుంటారు. ఎంత దూరంలో ఉన్నా అన్నాదమ్ములను కలిసేందుకు ఆడబిడ్డలు పుట్టింటికి చేరి, రాఖీ కట్టి తమకు రక్షణగా నిలవాలని కోరుతారు. సోదరులు వారికి అభయంతో పాటు చీరసారెలు, కానుకలు ఇస్తారు. విదేశాల్లో ఉన్నవారు కొరియర్ ద్వారా ఇక్కడికి, ఇక్కడి వారు విదేశాలకు, ఇతర ప్రాంతాలకు రాఖీలను పంపుతారు. జిల్లా వ్యాప్తంగా పలు రాఖీల దుకాణాల్లో వివిధ డిజైన్ల అందుబాటులో ఉండగా రాఖీ కొనుగోళ్లతో మహిళలు సందడి చేశారు. వ్యాపార కూడలి అంతా మహిళామణులతో సందడిగా మారింది.

## ఘనంగా వరలక్ష్మి వ్రతం పూజలు

చిన్నగూడూరు,ఆగస్టు8,(ప్రభాతవార్త):



శ్రావణమాసం శుక్లపక్షంలో వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతం జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం. మండలంలోని మహిళలు లక్ష్మీదేవిని తమ ఇంట నెలకొల్పి వివిధ రకాల పూలు,పండ్లతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వరలక్ష్మి వ్రతం పూర్తి అయిన తర్వాత వాయినాలు ఇచ్చుకోవడం జరుగుతుంది. వాయినాలు ఇవ్వడం ద్వారా అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని నమ్మకం.

## దాసరి నిర్మల ఇంట్లో చోరి

చిన్నగూడూరు,ఆగస్టు8,(ప్రభాతవార్త):

చిన్నగూడూరు మండలకేంద్రానికి చెందిన దాసరి నిర్మల బతుకుదెరువు కోసం వరంగల్‌లో నివాసం ఉంటున్నారు. ఈ నెల 7న తిరిగి ఇంటికి వచ్చి చూడగా ఇంట్లో రూ. 30వేల విలువైన ఇత్తడి సామాను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించినట్లు గుర్తించారు. విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.

## ఎమ్మెల్యే దొంతికి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఆహ్వానం

నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త



త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక వరంగల్ కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని శుక్రవారం ఆహ్వానించారు. ఆగస్టు నెల 16 వ తేది నుండి 25వ తేదీ వరకు 10 రోజుల పాటు నర్సంపేటలో నిర్వహించనుండగా ఈ వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డిని ఉత్సవ సభ్యులు కలిసి వారిని ముఖ్య అతిథిలు గా విచ్చేయమని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతంప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక వరంగల్ కమిటీ అధ్యక్షులు సభ్యులు ఓంప్రకాష్ ఆచారి, కిరణ్ ఆచారి, హనుమయ్య, శరత్ , కట్టయ్య, పద్మ నిర్మల రావణాచారి విక్రమాచారి అక్షయ రోహిణి శ్రీముఖి లు పాల్గొన్నారు.

## గీతాంజలి డిజి హైస్కూల్ లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని గీతాంజలి డిజీ హైస్కూల్‌లో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలోని విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కొత్తపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, అనుబంధం రక్షణ కు ప్రతీకగా జరుపుకునే పండుగ నే రాఖీ పండుగ అన్నారు.సోదరీమణులు తమ సోదరుల మణికట్టుకు రాఖీ అని పిలిచే పవిత్ర మైన దారాన్ని కట్టి దీర్ఘాయుష్యు, ఆనందం శ్రేయస్సు కోసం ప్రార్థిస్తారు. ప్రతి ఫలంగా అన్నా , తమ్ముడు తమ అక్కాచెల్లెళ్లను రక్షి ంచే బాధ్యతను స్వీకరిస్తారని వివరించారు.

## వర్షాలు కురిసి..పాడి పంటలు సమృద్ధిగా పండాలి...

మహముత్తారం, ఆగస్టు 8, ప్రభాతవార్త

వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ శుక్రవారం మహముత్తారం మడలకేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం శుక్రవారం వరలక్ష్మీ వ్రతంలో భాగంగా భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ పురోహితులు శివ భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

# అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

## ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్!!

## సౌమ్య విద్యామందిర్ లో ఘనంగా రక్షాబంధన్, వృక్షాబంధన్ వేడుకలు

**చిట్యాల రూరల్, ఆగస్టు 08, ప్రభాతవార్త :** ప్రపంచాన్నే కుటుంబంగా భావించే గొప్ప సంస్కృతి భారతీయ సనాతన ధర్మానిది అని ఎస్ వీఎం పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ అన్నారు. సోదర, సోదరీ బంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ, వృక్షాబంధన్ వేడుకలను చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ (ఎస్ వీఎం) పాఠశాలలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయుల సమక్షంలో పాఠశాలలోని బాలికలందరూ నీవు నాకు రక్ష.. నేను నీకు రక్ష అంటూ బాలుర చేతికి రాఖీలు కట్టి, పరస్పరం మిఠాయిలు తినిపించుకొని శుభాకాంక్షలు చెప్పుకున్నారు. అనంతరం వృక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణహితంగా తయారుచేసిన రాఖీలను పాఠశాల ఆవరణలోని చెట్లకు కట్టారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనురాగానికి రక్షాబంధన్ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. విద్యార్థుల మధ్య సోదర భావాన్ని పెంపొందించేందుకు గానూ పాఠశాలలో రాఖీ పౌర్ణమి వేడుకలు నిర్వహించామని తెలిపారు. రాఖీ పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. వృక్షాలు, మొక్కలు మనకు అన్ని విధాలుగా జీవితాన్నిస్తున్నాయని, అవి లేకపోతే మానవులకు మనుగడే లేదని విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి




మొక్కలకు రాఖీలు కట్టారు. మొక్కలను రక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. సాంప్రదాయాలను పాటించడంతో మానవత విలువలను పరిరక్షించుకోవచ్చున్నారు. చిన్నతనం నుంచి విద్యార్థులు మంచి ప్రవర్తన కలిగి సమాజంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మంచి, చెడును తెలుసుకొని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల వేణు, బెల్లంకొండ రాజేశ్వరి, మునుకుంట్ల స్వాతి, సూరోజు హర్షిణి, మేడిపల్లి పాల్గుణ, విద్యార్థులు బోగ ఆనంది, జ్యోతి, ఇందు, సుప్రీత్, శివతేజ, ప్రణీత్, దివ్యశ్రీ, వర్షిత, కార్తీక్ రిషాకుమారి, కావ్య, సహస్ర, హన్సిక, శృతి, రిచిత, శ్రీరామ్ పలువురు పాల్గొన్నారు.

## ఓట్ల తొలగింపు పై సిపిఎం నల్ల జెండాలతో నిరసన

*చిట్యాల, ఆగస్టు 8, ప్రభాతవార్త*



బీహార్ రాష్ట్రంలో లక్షల ఓట్లు తొలగించడాన్ని ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేయడమే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య లు అన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో నల్ల జెండాలు, బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న బీహార్ ఎన్నికల్లో తమకు అనుకూలంగా లేని ఓట్లను కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ పార్టీ,తమ అధికారాన్ని ఉపయోగించి లక్షల ఓట్లు తొలగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ పై పలు అనుమానాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ,పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు ఐతరాజు నర్సింహ, మెట్టు నర్సింహ, ఐతరాజు యాదయ్య, గుడిసె లక్ష్మీనారాయణ,జిట్ట స్వామి, అక్కెనపల్లి నాగయ్య, కోనేటి రాములు, చంద్రమోళి,చిర్రబోయిన గట్టయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## విధ్యార్థులు లక్ష్యం దిశగా అడుగులు వేయాలి.....!!

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ....!!



**ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 8** ప్రతి విద్యార్థి లక్ష్యం దిశగా అడుగులు వేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, శుక్రవారం నాడు కేతేపల్లి మండలం రాయపురం గ్రామంలో సెయింట్ ఆన్స్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ వేడుకలో ముఖ్య అతిథిగా హాజరైయారు, ఈ కార్యక్రమంలో మార్కెట్క్ చెర్మన్ గుత్తా మంజులమాధవ్ రెడ్డి,మాజీ యం.పి.టి.సి బొజ్జ సుందర్, కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బందికి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నివాసంలో భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

*నకిరేకల్, ఆగస్టు 08, ప్రభాతవార్త :*



పవిత్ర శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే వేముల వీరేశం నివాసంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సతీమణి వేముల పుష్ప సంప్రదాయబద్ధంగా కలశాన్ని ప్రతిష్టించి, పసుపు, కుంకుమలతో అలంకరించారు. మంగళహారతులు ఇచ్చి పూజలు చేసి, నైవేద్యం సమర్పించారు. స్త్రీమణులు సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని హారతులు ఇచ్చి, మంగళం పాటలు పాడారు. పూజ అనంతరం పాల్గొన్న వారికి ప్రసాదం పంపిణీ చేశారు. పండితులు వ్రత మహత్యాన్ని వివరిస్తూ వరలక్ష్మి వ్రతం ఆచరణతో కలిగే ఐశ్వర్యం, ఆరోగ్యం, సౌభాగ్యాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ వరలక్ష్మి వ్రతం సుఖసంతోషాలను, ఐశ్వర్యాన్ని ప్రసాదించే పవిత్రమైన వ్రతం. నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి అమ్మవారి ఆశీర్వాదం చేరి, ఆరోగ్యం, ఆనందం, సంపదలతో నిండిపోవాలని ఆకాంక్షించారు.

## పుట్టుకతోనే మూగ - పింఛన్ ఇంకా దూరమే

*శాలిగౌరారం, ఆగస్టు 08, ప్రభాతవార్త :*

పుట్టుకతోనే మాటలేని వారు.. జీవితాంతం మౌనమే తోడుగా మారిన వారు.. బాల్యంలోనే తల్లిదండ్రుల అనాథలైన వారు.. వృద్ధాప్యం చేరిన నేటికీ ప్రభుత్వ పింఛన్ అందక తలదించుకునే పరిస్థితి. శాలిగౌరారం మండలం లోని ఇటుకలపహాడ్ గ్రామానికి చెందిన జిల్లోజు పూలమ్మ, జిల్లేజు రాములు ఇద్దరు అక్కా-తమ్ముళ్లు. చిన్న వయసులోనే తల్లిదండ్రులు చనిపోవడంతో



కష్టాలే మిగిలాయి. పుట్టుకతోనే మూగవారైన వీరికి కూలిపనులు చేయడం, జీవనం సాగించడం కష్టసాధ్యం. వృద్ధాప్యం మరింత భారమై, అర్హులైనా ఇప్పటి వరకు ఒక్కరికి కూడా పింఛన్ మంజూరు కాలేదని బాధ పడుతున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి మాకు పింఛన్ మంజూరు చేస్తే కనీసం మిగిలిన రోజులు ప్రశాంతంగా గడుస్తాయి" అని కోరుతున్నారు.

# ములుగు వార్త

## వర్షం నీరు నిల్వ లేకుండా కల్వర్టుల్లో మట్టిపనులు

మండల వ్యాప్తంగా చదునుచే యించిన అధికారులు,

రవాణాకు ఇబ్బందులు కలుగ కుండా జాగ్రత్తలు,,

ఏజెన్సి గ్రామాల్లో అదికారుల పర్యటన,

**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 08** ఏజెన్సీ గ్రామాలలోని ప్రదానరోడ్లలో కల్వర్టు వద్ద మట్టి చదునుపనులు చేయించారు. వర్షాలు అడపా,దడపా కురుస్తున్నకయి. కల్వర్టుల వద్దపిచ్చిమొక్కలు మోలచినీరు బయటకు పోకుండా పెరిగాయి. ఈవిషయాన్ని గ్రామస్తుల ద్వారతెలుసుకున్న, ఆర్ అండ్ బి అధికారులు మండలవ్యాప్తంగా పర్యటించారు. మండలం పరిదిలోని గ్రామాలకు వెల్లెప్రదాన రోడ్లవెంబడి గలకల్వర్టులను పరశీలించారు. జె సి బి మిషన్ సాయంతొ కల్వర్టుల వద్దగల పిచ్చి మొక్కలను తొలగించారు. అంతేకాకుండ మట్టినిసైతం కాల్వలకు ఇరు వైపుల ఉండకుండా తొలగించారు. దీంతొ నిల్వచేరిన వర్షపు బురదనీల్లు మోరీలద్వార బయటకు,వెల్లిపోయాయి. అదికారులు ముందుజాగ్రత్తల్లో బాగాంగ ఈపనులు సత్పలితాలను ఇచ్చేవిదంగా ఉన్నాయి. ఇదేమట్టిని, పిచ్చిమొక్కలను తొలగించె పనులు గతంలొ కూడచేపిస్తె ఇబ్బందులు లేకుండా ఉండేదని పలుగ్రామాల ప్రజలు అంటున్నారు. వర్షాలు కురిస్తె కల్వర్టుల వద్దతెగిపోకుండా ఉండేది. ఆర్ అండ్ బి అధికారులు తీసుకున్న ముందస్తు చర్యలు బాగాపలితాన్నిచ్చే విదంగా ఉన్నాయంటున్నారు.

## నార్లాపురం రోడ్డు అభివృద్ధిపై పట్టింపేది

రోడ్డు వెడల్పులేక తరచు ప్రమాదాలు,

,వాహనదారులకు తప్పని తిప్పలు,,

ప్రవేటు వాహనాల రద్దీతొ ఇక్కట్లు,

అధికారులు దృష్టి పెట్టి చర్య లు చేపట్టాలె,,



**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 08** నార్లాపురం రోడ్డు వెడల్పుకు మోక్షం ఎప్పుడో? భక్తులు, ప్రయణికులు ప్రశ్నిస్తున్నారు. ఎన్నో ఎండ్లుగ ఈరోడ్డు అభివృద్ధి నోచుకోలేదు. రోడ్డువెడల్పు చేయక పోవడం మూలంగా ఇటు ప్రయణికులు, అటు గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. మామూలు రోజులలో వాహనాల రద్దీబాగా ఉంటుంది. జాతర సమయంలొ భక్తులరద్దీ పెరుగుతుంది. పట్టణాల నుంచి పస్రావయాగా వందలాది వాహనాలు మేడారం వెల్లుతున్నాయి. రోడ్డు వెడల్పు లేక ఇరుకుగా ఉండటం మూలంగా వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా గ్రామస్తులు రోడ్డుదాటాలంటె ప్రాణాలు అరచేతుల్లొ పెట్టుకోవల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబందిత శాఖ అధికారులు పట్టించుకోని రోడ్డును అభివృద్ధికి చర్యలు చేపట్టాలని మేడారం వచ్చెభక్తులు, గ్రామస్తులు, ప్రయణికులు కోరుతున్నారు. దూరప్రాంతమైన ఖమ్మంజిల్లా నుంచి గుండాల, లింగాల మీదుగా నార్లాపురం నుంచి మేడారం చేరుకుంటున్నారు. గత ఏడాది వాహనాల రద్దీతొ ప్రమాదం జరిగి మేడారం వెల్లి దర్శనం అనంతరం తిరుగు ప్రయణంలొ గ్రామస్తుడికి యాక్సిడెంట్ అయింది, వాహనం వేగంగా వెల్లిపోయింది. ఆదివారం అయితె మేడారం వచ్చేప్రవేటు వాహనాల రద్దీబాగా ఉంటుందని, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాకలెక్టర్ దృష్టిపెట్టి నార్లాపురం రోడ్డును వెడల్పు చేయించాలని కోరుతున్నారు.

# అర్ధనారీశ్వరుని రూపం మహా అద్భుతం

వరలక్ష్మి వ్రతం నాడు అర్ధనారీశ్వరుని మహాదర్శనం
రామప్పలో అర్ధనారీశ్వరునిగా శ్రీ రామలింగేశ్వరస్వామి
భక్తుల హృదయాలను హరించిన అర్ధనారీశ్వరుడు

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** వరలక్ష్మీ వ్రతం.. హిందువులకు చాలా ముఖ్యమైన పండుగ.. హిందూ సాంప్రదాయంలో వరలక్ష్మీ వ్రతాన్ని ఎంతో ప్రత్యేకంగా జరుపుకుంటారు. తెలుగు సంవత్సరంలో శ్రావణమాసం శుక్ల పక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే రెండో శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతాన్ని జరుపు కుంటారు. లక్ష్మీదేవిని ఈ రోజున ఎంతో ప్రత్యేకంగా ఆరాధిస్తారు. ఈ పవిత్రమైన రోజున లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో ఆరాధించి, అనుగ్రహాన్ని పొందుతారు..




### వరలక్ష్మీ వ్రతం హిందువుల ఆచారం

శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకోవడం ఒక హిందూ ఆచారం.. వరలక్ష్మీ దేవత విష్ణు మూర్తి భార్య. హిందూ మతం ప్రకారం ఈ పండగ విశిష్టమైనది. వరాలు ఇచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుస్తారు. ఈ పూజలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో అధికంగా స్త్రీలు కొలుస్తారు. ఈ పండగను ముఖ్యంగా వివాహమైన మహిళలు నిర్వహిస్తారు. ఈ రోజున దేవతను పూజిస్తే అష్టలక్ష్మీ పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పాలుపంచుకుంటారు. ముఖ్యంగా మంచి భర్త, కుమారులు కలగాలని కూడా అమ్మాయిలు పూజిస్తారు. ఈ దేవతను పూజిస్తే అష్టైశ్వర్యాలు అయిన సంపద, భూమి, శిక్షణ, ప్రేమ, కీర్తి, శాంతి, సంతోషం, శక్తి వంటివి లభిస్తాయని ప్రగాఢ విశ్వాసం.

### అర్ధనారీశ్వరునిగా శ్రీ రామలింగేశ్వరస్వామి

వరలక్ష్మి వ్రతం సందర్భంగా అర్ధనారీశ్వర అలంకారంలో శ్రీ రామలింగేశ్వర స్వామి మహా దర్శనమిచ్చారు.. అర్ధనారీశ్వర రూపంలో రామలింగేశ్వర స్వామి భక్తులను అలరించి మనసు దోచుకున్నాడు. అర్ధనారీశ్వర అలంకారంలో రామలింగేశ్వర స్వామిని భక్తులు భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయంలో శుక్రవారం శ్రీరామ లింగేశ్వరస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామి వారిని అర్ధనారీశ్వర రూపంలో అలంకరించారు. సగం భాగంలో శివుడి వైభవం, మరొక భాగంలో పార్వతీదేవి శోభ ప్రతిబింబించగా, భక్తులు ఆ రూపాన్ని దర్శించి మంత్రముగ్ధులయ్యారు. అర్ధనారీశ్వర రూపాన్ని దర్శించిన భక్తుల మనసులను పరవశింప జేసింది. మహిళలు పరమేశ్వరుని అర్ధాంగి రూపమైన వరలక్ష్మి దేవిని పూజించి కుటుంబ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని ప్రార్థనలు చేశారు. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఈ అరుదైన రూపాన్ని దర్శించుకుని జీవితంలో పుణ్యం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. అర్ధనారీశ్వర రూప దర్శనం, వరలక్ష్మి వ్రత పూజలు భక్తులకు ఆధ్యాత్మిక తృప్తిని కలిగించాయి. భక్తులు ఈ అర్ధనారీశ్వర రూప దర్శనం తమ జీవితంలో అరుదైన భాగ్యమని ఆనందం వ్యక్తం చేశారు. ఈ రూపాన్ని చూసిన వారికి శివపార్వతుల అనుగ్రహం తప్పకుండా లభిస్తుందని ఆలయ అర్చకులు తెలిపారు.



మండలంలో భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం



మండల వ్యాప్తంగా వరలక్ష్మీ వ్రతం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అనేక దేవాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. మహిళలు తమ కుటుంబ సభ్యుల సుఖసంతోషాల కోసం, అష్టైశ్వర్యాలు కలగాలని వరలక్ష్మీ దేవిని ప్రార్థిస్తూ జరుపుకున్నారు. మండలంలో ఈ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అనేక మంది మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని, పూజలు నిర్వహించి, సామూహికంగా వరలక్ష్మీ వ్రతాలు చేశారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను తనిఖీ చేసిన మండల అభివృద్ధి అధికారి

గోవిందరావుపేట ప్రభాతవార్త:



గోవిందరావుపేట మండల కేంద్రంలో (80) ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయినాయి. గోవిందరావుపేట గ్రామంలో, లబ్ధిదారులు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మండల అభివృద్ధి అధికారి జంపాల మమత పరిశీలించారు. జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర ఆదేశానుసారం, శుక్రవారం మండల అభివృద్ధి అధికారి జంపాల మమత, ఇందిరమ్మ ఇండ్లను గ్రామంలో త్వరగా పూర్తి చేయాలని, ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల స్టేజీలను బట్టి,లబ్ధిదారులకు బ్యాంక్ అకౌంట్ లోకి అమౌంట్ వస్తుందని అన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శి దేగల శంకర్ నిర్మాణాలను ఎప్పటికప్పుడు ఫోటోలు తీసి బిల్లుల కోసం పంపాలని జంపాల మమత సూచించారు. ఇటుక,సిమెంట్, స్టీల్,ఇసుక ధరలను అడిగి తెలుసుకున్నారు.ఇంటి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల పర్యవేక్షకులు ఏ.ఈ. ఇసాక్ హుస్సేన్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు

## పసర రామాలయంలో వైభవంగా వరలక్ష్మి వ్రతం.

ఆలయ పూజారి డింగిరి సునీల్ చార్యులు



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** పసర రామాలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు హైందవ సంప్రదాయం ప్రకారం ఘనంగా నిర్వహించారు. రామాలయ ఆలయ పూజారి డింగిరి సునీల్ చార్యులు ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం పూజలు ఘనంగా ఆలయంలో నిర్వహించారు. శ్రావణ మాసంలో(3) శుక్రవారం పురస్కరించుకొని లక్ష్మీదేవిని పూజిస్తే సిరిసంపదలు చేకూరుతాయని, పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం ప్రత్యేకంగా జరిగే ఈ వ్రతం కోసం, ఉదయం నుంచే ఆడపడుచులు స్నానమా చరించి, ఇళ్లల్లో మంగళవాతావరణం సృష్టించారు.వరలక్ష్మి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో అలంకరించి ధూప, దీప, నైవేద్యాలతో పూజలు జరిపారు. పూజ అనంతరం సాటి ముత్తయిదువులను పిలిచి కుంకుమ, గాజులు, కానులు, ప్రసాదాలు, వాయినాలను ఇచ్చిపుచ్చుకునే ఆనవాయితీ కొనసాగింది.సుమంగళిగా దీర్ఘకాలం ఉండేందుకు ఈ వ్రతాన్ని ఆచరించడం తప్పనిసరి అని పెద్దలు చెబుతారు. సిరుల తల్లి లక్ష్మీదేవిని పూజించడం వలన అష్టైశ్వర్యాలు ప్రసాదమవుతాయని హిందువుల విశ్వాసం. ఈ సందర్భంగా ఆలయంలో భక్తిరసంతో మునిగిపోయాయి. ఈ కార్యక్రమంలో రామాలయ ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం, పూజా కార్యక్రమాలు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు.

ఏటూర్‌నాగారం వార్త

## జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

ఆటోను ఢీ కొట్టిన కారు
పలువురికి గాయాలు





**ప్రభాతవార్త ఏటూరు నాగారం ఆగస్టు 8:** మండలంలోని చినబోయినపల్లి గ్రామంలో ఆగి ఉన్న ఆటోను అతివేగం గా కారు ఢీ కొట్టిన సంఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొండాయి బ్రిడ్జి వద్ద జరుగుతున్న నిర్మాణ పనులకు వెళ్లేందుకు అస్సాం కు చెందిన ఆరు గురు కూలీలు ఆటోలో కూర్చున్న కొద్దిసేపటికే వరంగల్ నుండి ఆల్బాకకు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి ఆటోను ఢీకొట్టడంతో ఆటో పూర్తిగా నుజ్జు నుజ్జు అయినట్లు కారు ముందు భాగం పూర్తిగా ధంసమైనట్లు వారు తెలిపారు.ఆటోలో ఉన్న ఆరుగురు కూలీలు1 రోహిగిల్ , 2 తాయర్ అలీ 3 ముజిరల్ రాక్4 ఆ రిపూల్5 జమాన్6 సన్నీ ధూల్ మరియుఆటో డ్రైవర్ రహీముద్దీన్ కు సల్ప గాయాలయ్యాయి. వీరిని ఏటూరు నాగారంలోని సామాజిక వైద్యశాలకు తరలించి వైద్య చికిత్స అందించారు.కారులో ప్రయాణిస్తున్న ముగ్గురిలో ఒక్కరైనా వెంకటాపురం మండలం ఆల్బాకకు చెందిన సాలూరి యశ్వంత్ (19 )తండ్రి గోపి తలకు తీవ్ర గాయాలు కాగా మెరుగైన చికిత్స కొరకు ములుగు వైద్యశాలకు తరలించినట్లు సమాచారం .జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## దుమ్మును నివారణకు చర్యలు తీసుకోవాలి

వెంకటాపురం ప్రభాతవార్త:


వెంకటాపురం మండల కేంద్రంలో వేలాది ఇసుక లారీల వల్ల లేస్తున్న దుమ్ము ధూళి నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వెంకటాపురం తాసిల్దార్ కు సిపిఎం బృందం గురువారం నాడు మెమోరాండం అందజేసింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గ్యానం వాసు మాట్లాడుతూ వెంకటాపురం మండలంలో ప్రస్తుతం నడుస్తున్న ఏడు ఇసుక ర్యాంపులతో పాటు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఇసుక ర్యాంపులకు సంబంధించిన లారీలు కూడా మండల కేంద్రం మీదుగా రవాణా జరుగుతుందని దీంతో వేలాది ఇసుక లారీలు లేపుతున్నా దుమ్ము ధూళితో ప్రధానంగా కూరగాయలు, తిను బండారాలు కలుషితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు షాపుల్లోకి దుమ్ము వచ్చి చేరుతుందని దీంతో వస్తువులు ఖరాబ్ అవుతున్నాయని వ్యాపారస్తులు ఆందోళన చెందుతున్నారని అన్నారు నిత్యం మండల కేంద్రంలో వేలాది మంది ప్రజలు తమ అవసరాల కోసం వ్యాపార నిమిత్తం వస్తుంటారని లారీలు లేపుతున్న దుమ్ము ధూళి పీల్చడం ద్వారా ఊపిరితిత్తులు, ఇతర అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలు, వ్యాపారస్తుల ఆరోగ్యాలను కాపాడాలని ప్రభుత్వానికి విన్నవించారు, మండల కేంద్రంలో దుమ్ము లేవకుండా దుమ్ము నియంత్రణ మిషన్ ద్వారా దుమ్ము నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు మండలంలో ఇసుక ర్యాంపుల వద్ద ఇసుక లారీలకు పార్కింగ్ స్థలాలను కేటాయించుకోవాలని తద్వారా ట్రాఫిక్ సమస్యను నివారించవచ్చని సూచించారు ప్రతిరోజు ఇసుక ర్యాంపుల లో 80 లారీలకు లోడింగ్ పరిమితి ఇచ్చేలా ఉన్నత అధికారులు కృషి చేయాలని మెమోరాండంలో పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చిట్టెం ఆదినారాయణ, గుండమల్ల ప్రసాద్, ఇరుప శీను, కోగిల మాణిక్యం, తోట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



# ట్రాఫిక్ జామ్ పాపం ఎవరిదీ

*( పరకాల ప్రభాత వార్త )*

పరకాల పురపాలక పరిధిలోని ప్రధాన రహదారుల్లో ఏర్పడే ట్రాఫిక్ జామ్ పాపానికి బాధ్యులెవరని జనం ప్రశ్నిస్తున్నారు. కొందరైతే వాహనాలను రోడ్లమీదనే నిలిపి బాతాఖాని కొడుతుంటారు. పగలబడి నవ్వుకుంటుంటారు. తమ వెనుక ముందు నిలిచిన వాహనదారులు హారన్ కొట్టిన ఉలుకు పలుకు ఉండదు. ఎవరైనా బండి పక్కకు జరుపు అంటే ఎవరికీ చెబుతావో చెప్పుకోపో! ఎవడొచ్చి పీకేదేమీలేదు అంటూ దబాయింపు. అలాంటి వారి తరహాలోనే వైట్ కాలర్ ల ఆగడాలు కూడాను. వారికి ఒక్క కానిస్టేబుల్ పరిచయం ఉన్నా చాలు వైట్ కాలర్ లు కాలర్ ఎగురవేసుకుంటూ తిరుగుతుంటారు. తెల్లవారిందే తడువు పరకాల పట్టణ రహదారుల్లోని కూడళ్ళ అడ్డా చేసుకొని నిలబడతారు. సెటిల్మెంట్లు లాంటివి మాట్లాడుకుని సదరు బాధితుడి నుంచి టిఫిన్, టీ దండుకొని పూట గడుపుకుంటారు. బాధితుడి సమస్యను పరిష్కరించడానికి అనేక వాయిదాలు వేస్తూ పూట గడుపుకుంటుంటారు. వీళ్ళ వాహనాలన్నీ నడిరోడ్డు మీదనే ఉండడం గమనార్హం. వాహనదారులు సైతం ఇష్టారాజ్యంగా వాహనాలు నిలిపి ప్రజలకు ఆటంకం కలిగిస్తున్నామని కనీస స్పృహ కూడా లేకుండా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పట్టణంలో ప్రజలకు ఎదురవుతున్న ప్రధాన సమస్యల పట్ల కనీస దృష్టి కూడా సారించడం లేదని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ట్రాఫిక్ జామ్ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత పురపాలకులకు, పోలీసులకు లేదా అని జనం నిలదీస్తున్నారు. ప్రధానంగా ట్రాఫిక్ జామ్ కు గురవుతున్న ప్రధాన రహదారులు ఇవే కూరగాయల మార్కెట్ ఇరువైపుల రోడ్డు, వెల్లంపల్లి రోడ్డు, సిఎస్ఐ పట్టణ ప్రధాన రహదారి మార్గాలు. కూరగాయల మార్కెట్ కు వెళ్లే రహదారులు నిత్యం రద్దీగా ఉంటాయి. అదే సమయంలో పాఠశాలలకు చెందిన వ్యాన్ లు కూడా విద్యార్థులను పాఠశాలకు చేర్చడానికి



తిరుగుతుంటాయి. కాగా ఆ సమయంలో కూరగాయలు, చేపలు, మాంసము ఖరీదు చేయడానికి వచ్చే వినియోగదారులు పార్కింగ్ లేకపోవడంతో రహదారి పైనే నిలిపి వేయడం ప్రధాన సమస్య. అలాగే వెల్లంపల్లి రోడ్డులో రెండు చోట్ల ఆటోల అడ్డాలు ఉంటాయి. వాటిని రోడ్లపైనే నిలిపి ప్రయాణికుల కోసం వేచి ఉండడం గమనార్హం. ఆ వైపు షాపింగ్ కు వచ్చిన వారు వాహనాలను రోడ్డుపైనే నిలపడం గమనార్హం.అలాగే బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ నుంచి పరకాల పట్టణంలోకి వెళ్లడానికి సిఎస్ఐ రోడ్డు ప్రధానంగా మారింది. ఈ దారిలో ఆవారాగాళ్ళు, వైట్ కాలర్ లు, రౌడీయిజం చెలాయించేవారు అడ్డాగా చేసుకుని ఒక టీ కొట్టు వద్ద జమ కూడడం, గంటల కొద్ది పిచ్చాపాటితో పాటు సెటిల్మెంట్ల గురించి చర్చించుకోవడం నిత్యకృత్యం. వాళ్లకు చెందిన వాహనాలు నడిరోడ్డు మీదనే. విచిత్రమేమిటంటే ఇతరుల వాహనాలను ఫోటోలు తీసి నోటీసులు పంపడం గమనార్హం. ఇంతకంటే ఘోరం ఏమిటంటే 108 అంబులెన్స్ వస్తే దానికి దారి ఉండదు. వాహనాలు తొలగించే వరకు ఆగాల్సిందే. ఇది పట్టణంలోని అన్ని ప్రధాన రహదారుల్లో ఎదురవుతున్న ప్రమాద ఘంటికలు. అయినా అధికారుల్లో తాబేలు లాంటి నడకలేదు. అంతకుమించి చీమకుట్టినట్లు కూడా కనిపించడం లేదు. వేతనాలు తప్ప... విధులు సున్నా!

# మిడ్ రిలే పరుగు విజేతలను సన్మానించిన పద్మ శ్రీ మంద కృష్ణ

*(ప్రభాతవార్త) ఆగస్టు 8 ధర్మసాగర్*



:రాష్ట్ర స్థాయి 1000 మీటర్స్ మిడ్ రిలే పరుగు పందెంలో ప్రథమ స్థానం సాధించిన ప్రభుదేవ్ ను పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఘనంగా సన్మానించారు. ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ ఉద్యమ కారుడు గంగారపు శ్రీనివాస్ ప్రశాంత దంపతుల కుమారుడు గంగారపు ప్రభుదేవ్ 10వ తరగతి సెయింట్ గాబ్రియేల్ స్కూల్ ఫాతిమానగర్ నుండి ఈ నెల 4వ తేదీన హన్మకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన సౌత్ జోన్ తెలంగాణ స్టేట్ మీట్ లో అండర్ 16 విభాగంలో 1000 మీటర్స్ రిలే పరుగుపందెం లో ప్రభుదేవ్ తన టీమ్ రక్షణు సందీప్ రోహిత్ మొదటి స్థానం సాధించారు.ఈ విషయం తెలుసుకున్న పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఈనెల 7 వ తేదీ సాయంత్రం చింతగట్టులో జరిగిన సభలో ప్రభుదేవ్ ను శాలువాతో ఘనంగా సన్మానించి త్వరలో జరుగబోయే జాతీయ స్థాయి పరుగు పందెంలో కూడ ప్రథమ స్థానంలో గెలుపొందాలని ఆశీర్వదించారు.

# సోదర భావానికి ప్రతీక రక్షాబంధన్‌నేడు

*( పరకాల ప్రభాత వార్త )*

నీవు నా కు రక్ష నేను నీకు రక్షా.. అంటూ జరుపుకొనే పండుగ రక్షాబంధన్. ఈ పండుగ అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుంది. ఎంత దూరానా ఎంత బిజీగా ఉన్నా ఏటా పండుగ రోజున అక్కా చెల్లెళ్లు అన్నాదమ్ములకు రాఖీలు కట్టి వారి అనుబంధాన్ని చాటుకుంటారు. సోదరుడి ప్రతిఅడుగు విజయం వైపు సాగాలని ఉన్నత శిఖరాలకు చేరాలని కోరుకుంటూ సోదరి రాఖీ కడుతుంది. దీనికి బదులుగా సోదరికి ఏ కష్టం వచ్చినా కాపాడుతానని సోదరుడు వాగ్దానం చేస్తూ కానుకలు అందిస్తారు.మార్కెట్ లో రాఖీ విక్రయాల సందడి...అన్నాచెల్లెళ్ల అనురాగానికి, అక్కాతమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ శనివారం జరగనుంది. దీంతో రాఖీల అమ్మకాలు, కొనుగోళ్లతో మార్కెట్లో రాఖీల విక్రయ సెంటర్లు భారీగా వెలిశాయి. రాఖీల అమ్మకాలు, కొనుగోళ్లతో పట్టణంలో సందడి నెలకొంది. వ్యాపారులు గుజరాత్, మహారాష్ట్ర, ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల నుంచి వివిధ రకాల రాఖీలను తీసుకొచ్చి హోల్‌సేల్‌గా విక్రయిస్తున్నారు. చిరు వ్యాపారులు తోపుడు బండ్లు, కాలనీల్లోని కిరాణా, జనరల్ స్టోర్స్‌లో వీటిని అమ్ముతున్నారు. దీంతో రాఖీలకు గిరాకీ పెరిగింది.కొందరు తోపుడు బల్లపై ఏర్పాటు చేసుకోగా, మార్కెట్‌లో వ్యాపారాలు చేసేవారు సైతం రాఖీలను ప్రత్యేకంగా తెప్పించి విక్రయిస్తున్నారు. రాఖీలు రూ.10 నుంచి రూ.300 వరకు ధర పలుకుతున్నాయి. మూడు రోజులు వరుస సెలవులు రావటంతో ఇప్పటికే రాఖీలు కొనుగోలు చేసి పుట్టినిళ్లుకు చేరుకున్నారు.

# రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేద కు సొంతింటి కలను సాకారం చేస్తున్నాం.

*హన్మకొండ బ్యూరో. ఆగష్టు. 8.*

హనుమకొండ బాలసముద్రం అంబేద్కర్ నగర్ లోని 592 రెండు పడక గదుల ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మేయర్ సుధారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద, తదితరులు ..కాళోజి కళాక్షేత్రంలో రెండు పడక గదుల ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు ధ్రువపత్రాలను పంపిణీ చేసిన మంత్రి, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు... హనుమకొండ: రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబం సొంతింటి కలను ప్రజా ప్రభుత్వం నెరవేర్చుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండలోని బాలసముద్రం అంబేద్కర్ నగర్ లో జి ప్లస్ త్రీ విధానంలో నిర్మించిన 592 రెండు పడక గదుల ఇండ్లను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, డాక్టర్ సత్య శారద లతో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులు జ్యోతి ప్రజ్వలన చేయగా, మంత్రి శ్రీనివాస్ రెడ్డి కంప్యూటర్ బటన్ ఆన్ చేసి ర్యాండమైజ్ లో లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం గత ప్రభుత్వ హయాంలో ప్రజాధనాన్ని ఖర్చు చేయాల్సినంత ఖర్చు చేసి పేదల కల, ఆశను నెరవేర్చలేదన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తన వద్దకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పలుమార్లు కలిసి ఇండ్ల పంపిణీ గురించి ప్రస్తావించారని అన్నారు. రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపు జరిగిందన్నారు.




# మహిళా కండక్టర్ ను దూషించిన మణుగూరు డిఎం పై యాజమాన్యం వెంటనే చర్యలు తీసుకోవాలి

*ఆగస్టు 08, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్*

:విధి నిర్వహణలో ప్రయాణికులకు సిబ్బందికి జరిగిన గొడవ కేవలం ఎక్స్‌ప్రెస్ బస్ స్టేజి లేని దగ్గర ఆపమని ప్రయాణికులు అడిగినందుకు సిబ్బంది నిరకరించినందుకు జరిగిన సంఘటన, ఎక్స్‌ప్రెస్ సర్వీసు రిక్వెస్ట్ స్టేజ్ లో ఆపవద్దు అని ఒక పక్కగౌరవ ఎండి ఆదేశాలు ఉండగా ఈ ఆదేశాలు విస్మరించిన మణుగూరుడిపో మేనేజర్ వాస్తవాలు తెలుసుకోకుండానే కండక్టర్ తేజస్వినిది ఈ సంఘటనలో ఎలాంటి ప్రమేయం లేకపోయినా డిఎం ఇష్టం వచ్చినట్టు దూషించి ప్రయాణికుల సమక్షంలో మనోభావాలు దెబ్బ తినే విధంగా మానసిక వేదనకు గురి చేసే విధంగా మాట్లాడిన ..మణుగూరు డిపో మేనేజర్ గా జాయిన్ అయిన దగ్గర్నుంచి ముఖ్యంగా గతంలో కూడా ఇలాగే ఐదుగురు మహిళా కండక్టర్లని ప్యాసింజర్ల కంప్లైంట్లలో కాన్ఫరెన్స్ లోనే ఉండి ఇష్టం వచ్చినట్టుగా మహిళలని కూడా చూడకుండా వారి ఫ్యామిలీ గురించి, పర్సనల్ లైఫ్ గురించి దూషించడమే కాకుండా కిందిస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది ని కించపరుచే విధంగా మాట్లాడుతూ వారిని నిత్యం అవమానిస్తూ వేధింపులకు పాల్పడుతున్నారని డిపో కార్మికులు తెలియజేశారని తెలిపారు..

# పార్లమెంట్ లో గ్రామీణ మెడికల్ కాలేజీ నిధుల కోసం కావ్య..

హన్మకొండ బ్యూరో.ఆగష్టు 8.తెలంగాణ గ్రామీణ మెడికల్ కళాశాలలకు కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తున్న నిధుల వివరాలపై పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యమాట్లాడారు.తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య విద్య, ఆరోగ్య సదుపాయాలను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించాలంటూ పార్లమెంట్ లో వరంగల్ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రశ్నించారు. ప్రధానంగా గ్రామీణ మెడికల్ కళాశాలల్లో డాక్టర్లు మరియు సిబ్బంది, అధ్యాపకుల నియామకాలు, ల్యాబ్స్, లైబ్రరీలు, హాస్టళ్లు, వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ టూల్స్ గ్రామీణ సేవలకు ప్రోత్సాహకాలు వంటి అంశాలపై వరంగల్ ఎంపీ వివరణ కోరారు.లోక్‌సభలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నల కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీమతి అనుప్రియా పటేల్ సమాధానం ఇచ్చారు. కొత్త మెడికల్ కళాశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు 2023 నిబంధనల ప్రకారం తప్పనిసరి చేస్తూ అధ్యాపకుల హాజరు ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ సిస్టమ్ ద్వారా పర్యవేక్షి స్తున్నట్లు వెల్లడించారు. 2024-25లో ఎన్‌హెచ్‌ఎం కింద తెలంగాణకు 67.16 కోట్లు,ప్రధాన్ మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద రూ. 208.82 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. దూర ప్రాంతాల్లో పనిచేసే డాక్టర్లకు ప్రత్యేక భత్యాలు, నిపుణులకు గౌరవ వేతనాలు ఇస్తున్నామని పేర్కొన్నారు. అలాగే, కేంద్ర పథకం కింద తెలంగాణలోని 9 మెడికల్ కళాశాలలకు 511 పిజి సీట్లు మంజూరయ్యాయని తెలిపారు. వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజ్‌కు 92 సీట్లు కు గాను మొదటి దశల 89 సీట్లకు 7.47 కోట్లు విడుదల చేయాగ, రెండో దశలో 3 సీట్లకు 2.15 కోట్లు విడుదల చేసినట్లు తెలియజేశారు.

# వైభవంగా వరలక్ష్మి వ్రతం

*పరకాల ఆగస్ట్ 8 (ప్రభాత వార్త)*



వరాలిచ్చే మహాలక్ష్మి మమ్మల్ని చల్లగా చూసి.. వరాలు ఇమ్మని వేడుకుంటూ మహిళలు పూజలు చేశారు. అమ్మ అనుగ్రహంతో ప్రతీఇంటా సిరిసంపదలు చేకూరుతాయని నిర్వహించే వరలక్ష్మి వ్రతాలు పరకాల డివిజన్ పరిధిలో శుక్రవారం వైభవంగా సాగాయి. గ్రామాల్లోని ఇళ్లలో మొదదలుకొని డివిజన్ అంతటా ఆలయాల్లో భక్తులు అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలిచా రు. అమ్మవారికి స్వాగత సూచికగా ఇళ్లముందు మహిళమనులు ముగ్గులుపెట్టి మామిడితోరణాలతో వరలక్ష్మికి ఘనస్వాగతం పలికారు. మహిళలు మహాలక్ష్మిదేవికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వరలక్ష్మి వ్రతమహత్యాన్ని తెలుసుకున్నా రు. ముత్తైదువులకు వాయనాలు ఇచ్చి పది కాలాల పాటు సుమంగళిగా ఉండే విధంగా ఆశీస్సులు అందుకున్నారు. వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని మహిళ మణులు ఉదయం నుంచే పూజాది కార్యక్రమాలకు ఉపక్రమించారు. కాగా, స్థానిక ఆలయాల్లో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు.

# తప్పుడు పత్రాలు సృష్టించి దౌర్జన్యం

**వారసత్వం ఆస్థిపై ఇంద్రసేనారెడ్డి కన్ను**

**నకిలీ పత్రాలతో అధికారులను తప్పుదారి**

**ప్రైవేటు వ్యక్తులతో దాడిచేసి ఇల్లు కూల్చివేత**

**ఇంద్రసేనారెడ్డి అనుచరులతో ప్రాణభయం ఉంది**



*వరంగల్ క్రైం ఆగష్టు 8 ప్రభాతవార్త*

తాతల కాలం నుండి వారసత్వంగా వస్తున్న భూమిపై కన్ను వేసి తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేయాలని చూస్తున్న దొంతి ఇంద్రసేనారెడ్డి బారి నుండి మా ప్రాణాలు కాపాడి న్యాయం చేయాలని భాదితులు వేడుకున్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో బొల్లికుంట గ్రామానికి చెందిన భాదితులు సొల్తి రాజా గౌడ్, సొల్తి రామస్వామి,సొల్తి భూమాత, కిరణ్ గౌడ్, నరేందర్ గౌడ్ లు మాట్లాడారు. వారసత్వంగా వస్తున్న సర్వే నెంబర్ 373/ఈ లోని సుమారు ఎనిమిది ఎకరాల వ్యవసాయ భూమిని తప్పుడు పత్రాలు సృష్టించి కబ్జా చేయాలని దొంతి ఇంద్రసేనారెడ్డి చూస్తున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు. దాదాపు డెబ్బై సంవత్సరాలుగా పంట చేసుకుని జీవనం సాగిస్తున్న భూమిని దొంతి ఇంద్రసేనారెడ్డి, వారి కుటుంబానికి సంబంధించిన రౌడీ వ్యక్తులతో దాడి చేసి, ఆ భూమి లో 412110 ఇంటి నెంబర్ గల ఇల్లు ను కూల్చి వేశారన్నారు. తప్పుడు పత్రాలతో రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ అధికారులను తప్పు తోవ పట్టిస్తున్నాడని తెలిపారు. గతంలో ఇంద్రసేనారెడ్డి బొల్లి కుంట గ్రామంలో చెరువు శిఖం భూమి కబ్జా పై, గ్రామ ప్రజలకు త్రాగు నీటి సౌకర్యం కోసం ప్రజల వైపు నిలబడి ప్రశ్నించినందుకు కావాలనే మాపై పగ పట్టి ఇదాంత రాద్ధాంతం చేస్తున్నాడని అన్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని డెబ్బై సంవత్సరాలుగా సాగులో ఉన్న మాపై దాడి చేసి మా భూమి ని కబ్జా చేయాలని చూసిన దొంతి ఇంద్రసేనారెడ్డి వారి కుటుంబానికి సంబంధించిన వారి పై చర్యలు తీసుకొని మా ప్రాణాలు కాపాడి న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

# పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా ఆర్‌పిలు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి**

**కమిషనర్ తో కలిసి ఆర్‌పిలకు మొక్కలు అందజేత**



*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

వరంగల్ నగరంలోని గృహాలలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా ఆర్ పి (రిసోర్స్ పర్సన్ )లు ప్రత్యేక శ్రద్ధ వహించాలి నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్ లో మెప్మా కు చెందిన ఆర్ పి లకు మొక్కల అందజేత కార్యక్రమానికి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని మైదాన ప్రాంతాలు ఖాళీ ప్రాంతాల్లో మొక్కలు నాటడమే కాకుండా ఇండ్లలో కూడా మొక్కలు నాటాలని కోరుతూ ప్రతి ఇంటికి 6 మొక్కలను అందజేయడం జరుగుతుందని, కార్పొరేషన్ తరపున నర్సరీలలో మొక్కలు పెంచి అందజేయడం జరుగుతుందని, మొక్కలను నాటకుండా వృధాగా వదిలేస్తే కమిషనర్ చర్యలు తీసుకుంటారని రిసోర్స్ పర్సన్ లు స్వయం సహాయక బృంద సభ్యురాలు మొక్కలను వృధాగా పడవేయకుండా కచ్చితంగా నాటేలా చూడాలని, నగరాలలో కుండీలలో మొక్కలు పెంచే సాంప్రదాయం మొదలైందని, కుండీలలో కూడా మొక్కలను పెంచవచ్చునని, ఆ దిశగా ప్రజలను ప్రోత్సహించాలని ప్రజలు కోరిన మేరకు ఔషధ పండ్ల మొక్కలను అందజేయాలని నగర పరిధిలోని అన్ని నియోజకవర్గాలలో మొక్కల పెంపకం పై ప్రత్యేక దృష్టి సారించి పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని అన్నారు. పార్కులను, బండ్ లను అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, ఇక డోర్ టు డోర్ (హోమ్ సైడ్) మొక్కల పంపిణీ కార్యక్రమం మిగిలిందని ఇట్టి కార్యక్రమాన్ని ఆర్పీలు విజయవంతంగా పూర్తి చేసినట్లయితే వన మహోత్సవ కార్యక్రమం నగరంలో విజయవంతం అవుతుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు.కమిషనర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటేలా ప్రతి గృహానికి బల్దియా నుండి మొక్కలను అందజేయడం జరుగుతుందని, సోమవారం నుండి ప్రతి వార్డులో కార్యక్రమాలు ఏర్పాటు చేసి మొక్కలను అందజేయాలని, ప్రతి ఇంటికి మొక్కలను అందజేసే కార్యక్రమంలో ఆర్పీలది ప్రత్యేక బాధ్యత అని, సానిటేషన్ హార్టికల్చర్ విభాగాల సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ స్థానిక కార్పొరేటర్ సహకారంతో మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోన సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి సి హెచ్ ఓ రమేష్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ లక్ష్మారెడ్డి టి ఎం సి రమేష్ సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# అరవింద పబ్లిక్ స్కూల్ లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



*ఖిలావరంగల్, ఆగష్టు 8 :*

రాఖీ పండుగను పురస్కరించుకొని వరంగల్ నగరంలోని రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాలలో విద్యార్థినీలు విద్యార్థులకు రాఖీలు కట్టి సోదరీ భావాన్ని చాటుకున్నారు. అనంతరం మిఠాయిలు తినిపించుకొని ఒకరికొకరు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన కరస్పాండెంట్ పంచకం నర్సయ్య మాట్లాడుతూ హిందువులు జరుపుకునే పండుగలలో ముఖ్యమైనది రాఖీ పండుగ అని అన్నారు. అన్నా చెల్లెళ్లు, అక్క తమ్ముళ్ల మధ్య ప్రేమకు సూచికగా ఈ పండుగను జరుపుకుంటారు. రాఖీ అనగా రక్షణ బంధం అని అర్థం. సోదరీమణులు తమ సోదరులు ప్రతిపనిలో విజయం సాధించాలని కోరుకొని రాఖీ కడుతారు. అనంతరం మిఠాయిలు తినిపించి హారతి ఇచ్చి తమ క్షేమాన్ని కోరుకుంటారు. సోదరులు తమ సోదరికి జీవితాంతం రక్షణగా ఉంటామని వాగ్దానం చేస్తారని తెలిపారు. విద్యార్థులు పాఠశాలలో సోదర భావముతో ఒకరికొకరు రక్షణగా ఉంటూ మంచి వాతావరణంలో విద్యను అభ్యసించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

# సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయండి

**నగర మేయర్ గుండు సుధారాణి,**

**కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ సాస్కి పథకం విధి విధానాలను మేయర్ కు వివరించిన కమిషనర్ అధికారులు**

*వరంగల్ బ్యూరో ,08 ఆగష్టు , ప్రభాత వార్త*



సమగ్ర వివరాలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ (సాస్కి) పథకం ప్రతిపాదనల రూపకల్పనపై కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ స్కీమ్ యొక్క విధి విధానాలను మేయర్ కు వివరిస్తూ 10 లక్షల జనాభా కేటగిరి విభాగం లోకి నగరం వస్తుందని ఇందులో భాగం గా స్పాంజ్ పార్క్ ల ఏర్పాటు గ్రౌండ్ వాటర్ రీచార్జ్ యూనిక్ ఐ డి హౌస్ నెంబర్ లు బావుల రీచార్జింగ్ నీటి వనరులపునరుద్దరణ ప్రభుత్వ ప్రైవేటు అసెస్మెంట్ ల మ్యాపింగ్ నైబర్ హుడ్ పార్క్ ల ఏర్పాటు వాటర్ సప్లై స్ట్రాం వాటర్ డ్రైన్స్ జీ ఐ ఎస్ మ్యాపింగ్ వంటి అంశాలను వివిధ దశలలో చేయడం వల్ల నగరాభివృద్ధికి దశల వారీగా నిధులు (ఇంటెన్సివ్స్) లభిస్తాయని ఇందులో కొన్ని అంశాలకు డి పి ఆర్ సిద్ధం చేయాల్సి ఉంటుందని, మరోకొన్నిటికి నేరుగా ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు.అనంతరం మేయర్ మాట్లాడుతూ కార్యక్రమ అమలుకు సంబంధించి సమగ్ర వివరాలను సాధ్యా సాధ్యాలను అధ్యయనం చేసి డి పి ఆర్ సంబంధిత అంశాలకు రూపకల్పన చేయాలని, మిగతా వాటికి నేరుగా ప్రతిపాదనలు తయారు చేసి పంపించాలని అన్నారు. ఈకార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు డి ఈ రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడలకు కష్ట కాలమే ప్రభుత్వం ఆదుకోవాలి

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*



మండలం లోనీ గౌడ కులస్తులు తాటి వనం ను నమ్ముకొని జీవిస్తున్న గౌడ అన్నలకు కష్ట కాలమే ఏర్పడుతున్నదని మంద రాములు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ నవంబర్ నుండి ఫిబ్రవరి వరకు పొద్దాటి కల్లు లో వచ్చే ఆదాయం ఎక్కువ వచ్చినప్పటికీ మిగితా పండ్డు తాడు లో వచ్చే ఆదాయం తక్కు వే అని ఈ సీజన్లో వర్షాలు పడడం వలన ఎక్కు ప్రమాదాలు సంభవిస్తూ ఆదాయం కుడ్డా చాల తక్కువే అనిఅవేధన చెందు తూ ప్రభుత్వం గౌడ లకు తక్షణ సహాయం అందించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

# తల్లీ కూతురు దారుణ హత్య

**- ఉలిక్కిపడ్డ తమ్మడపల్లి ఐ గ్రామం**

**- హత్యకు కారణం ఆస్తి తగాదాలే అని అనుమానం**





*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో తల్లీ కుమార్తె హత్య సంఘటనతో తమ్మడపల్లి ఐ గ్రామం ఉలిక్కిపడింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జఫర్‌గడ్ మండలం తమ్మడపల్లి ఐ గ్రామానికి చెందిన గాలి రాణమ్మ (58) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుందని, ఈమె భర్త జాజిరెడ్డి గత 35సంవత్సరాల క్రితం మరణించాడు. ఈయనకు ఇద్దరు భార్యలు, మొదటి భార్య చనిపోగా, మొదటి భార్య సొంత చెల్లెలు రాణమ్మను వివాహం చేసుకున్నట్లు తెలిపారు. రాణమ్మకు ఒక కూతురు కాగా, ఆమెకు వివాహమైంది. మొదటి భార్యకు ఇద్దరు సంతానం కూతురు, కుమారుడు ఉన్నారు.



రాణమ్మ తల్లి అయిన అన్నమ్మ (93) దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామానికి చెందిన తల్లి వృద్ధురాలు అన్నమ్మ, పదేళ్ల నుంచి కుమార్తె వద్దనే ఉంటుందన్నారు. అన్నమ్మకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కూతుర్లు ఉన్నప్పటికీ ఆయన. కూతురైన రాణమ్మ దగ్గరనే అన్నమ్మ ఉంటుంది. తల్లి పోషణ నిమిత్తం రాణమ్మకు రెండు ఎకరాల భూమి ఇవ్వడం జరిగిందని, ఈ క్రమంలో భూమి తగాదాలు కుటుంబ సభ్యులమధ్య భూ తగాదాలు ఏమైనా చోటు చేసుకోవచ్చుననే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. గురువారం రాత్రి రాణమ్మ తన ఇంట్లో పనిచేస్తున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి ప్రవేశించి మంచంలో పడుకుని ఉన్న తల్లి అన్నమ్మను ఇనుప రాడ్లతో కొట్టి హత్యచేయగా, గమనించిన కూతురు రాణమ్మ అడ్డుకునే ప్రయత్నం చేయగా అదే ఇనుపరాడ్లతో ఆమె తలపై కూడా కొట్టి హత్యచేసి ఉండవచ్చునన్నారు. పైగా రాణమ్మ మృతదేహం కనిపించకుండా దుండగులు ఆరుబయట పరదా కప్పివెళ్లినట్లు తెలిసింది. కాగా, ఉదయమే ఇంట్లో పనిచేసేందుకు వచ్చిన పనిమనిషి కూతురు ముందుగా వృద్ధురాలైన అన్నమ్మ చనిపోయిన విషయాన్ని గుర్తించి వెంటనే వారి సమీప బంధువులకు తెలపడంతో వారు పరిగెత్తుకుంటూ వచ్చి మృతదేహాన్ని ఇంట్లో నుంచి బయటకు తీసుకువచ్చి మంచంపై పడుకోబెట్టారని, అప్పటికే కూతురు రాణమ్మ కనిపించకపోవడంతో ఆమె కోసం బంధువులు వెతకగా ఆరుబయట పరదాకింద రక్తపు మడుగులో పడిఉన్న మృతదేహాన్ని గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. ఈసందర్భంగా వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య, సీఐ శ్రీనివాసరావు, ఎస్సై రామ్ చరణ్ మహిళల దారుణ హత్య విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన తమ్మడపల్లి గ్రామానికి వెళ్లి హత్యచేసిన సంఘటనను క్షుణ్ణంగా పరిశీలించి. జాగిలాలతో, క్లూస్ టీంతో హత్య జరిగిన స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. బంగారం, డబ్బు ఎలాంటి దొంగతనం జరగలేదని నిర్ధారించి భూ తగాదాలే కారణం కావచ్చుననే అనుమానంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## జనగామ వార్త



## విద్యార్థులు విద్యతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త :*



విద్యార్థులు విద్యార్థి దశనుంచే భవిష్యత్‌లో సాధించే స్థాయిని ఎంచుకొని ధృఢమైన లక్ష్యంతో సాధించేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సూచించారు. శుక్రవారం జనగామ పట్టణంలోని సిద్దిపేట రోడ్డులో ఉన్న తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలను విద్యాశాఖఅధికారి భోజన్న, మైనార్టీ స్కూల్



ప్రిన్సిపాల్ కుమారస్వామి సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. కలెక్టర్ ఈ సందర్భంగా 9, 10 తరగతిలో విద్యార్థులతో ముచ్చటించారు. వారి సామర్థ్యాలను పరిశీలిస్తూ భవిష్యత్తులో ఏమి కావాలని అనుకుంటున్నారని ప్రశ్నిస్తూ వారి నుండి సమాధానాలు రాబట్టారు. ఎంచుకున్న స్థాయిని బట్టి ప్రణాళిక బద్ధంగా కృషి చేయవలసి ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ డిగ్రీ తప్పనిసరిగా పాస్ కావాలన్నారు. సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారంగా భోజనం పెడుతున్నారా, భోజనం ఎలా ఉంటున్నది? ఈరోజు ఏమేం పెట్టారు? అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు అందించిన పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫాంల వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదవాలని క్రమశిక్షణతో ఎదగాలన్నారు. భవిష్యత్తులో ఏమి కాదలుచుకున్నారో ఇప్పటినుండి ప్రణాళికగా ఎంచుకొని లక్ష్యం సాధించేందుకు నిరంతరం కృషి చేయాలి అన్నారు. కలెక్టర్ వెంట మైనార్టీ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది ఉన్నారు.

## రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరం

**-డా.లక్ష్మీనారాయణ నాయక్**

*జనగామ టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా జనగామ పట్టణంలోని శ్రీ సాయికృష్ణ నర్సింగ్‌హోంలో ఆర్థోపెడిక్, పాలిట్రామ సేవలతోపాటు ప్రత్యేక వైద్యసేవలు అందిస్తున్నట్లు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకంలో భాగంగా సాయికృష్ణ నర్సింగ్‌హోంలో వినయ్‌కుమార్ ఆర్థోపెడిక్ సర్జన్ చికిత్సలు పూర్తిగా ఉచితంగా చేయడం జరుగుతుందని, అదేవిధంగా ఎవరైనా పేషెంట్‌కు రేషన్‌కార్డు ఆర్ట్ లేదా ఆరోగ్యశ్రీకార్డు లేనట్లయితే వారికి సీఎంసీవో అప్రూవల్ ద్వారా పూర్తిగా ఉచిత చికిత్సలు చేయడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా ఆరోగ్యశ్రీ విభాగంలో పనిచేస్తున్న ఆరోగ్యమిత్ర ఎన్.రమేష్ మాట్లాడుతూ జనగామ ప్రాంత ప్రజలు అలాగే యాదాద్రి జిల్లానుంచి కూడా సిద్ధిపేట జిల్లానుంచి కూడా ప్రజలు వచ్చి వైద్యం చేయించుకున్నారని తెలిపారు. ఈసందర్భంగా తమ పై అధికారులు డీసీ నవీన్, జిల్లా మేనేజర్ విక్రమ్, టీం లీడర్ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ఎప్పటికప్పుడు వెరిఫికేషన్ చేస్తున్నట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఐదు లక్షల నుంచి పదిలక్షల వరకు నిరుపేదలైన తెల్లరేషన్‌కార్డు దారులకు తెలంగాణలో ఎక్కడైనా ఉపయోగం అందిస్తున్నందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేశారు.

## వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు పాటించండి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త :*
జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారీవర్షాల వల్ల వరదలు, ఇళ్లకునష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్‌కు 9052308621 సమాచారం అందించాలాని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, సమస్యలను తక్షణమే తెలియజేయలని, అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారన్నారు.

## జైన రమేష్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం

*జనగామ టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త :*
జనగామ జిల్లాకేంద్రానికి చెందిన జైన రమేష్ పలు స్వచ్ఛంద సేవ సంస్థలలో సభ్యత్వాన్ని కలిగివుంటూ, వాటి ద్వారా చేసిన ఎన్నో సేవా కార్యక్రమాలను గుర్తించిన గుడ్ న్యూస్, డే స్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ న్యూయార్క్ టెక్సాస్ యుఎస్ఏ అనుబంధ సంస్థ గాడ్ సన్ హోలీ థియలాజికల్ యూనివర్సిటీ వారు ఎడ్యుకేషన్-సోషల్ సర్వీస్ కేటగిరి నందు గౌరవ డాక్టరేట్ కు జూన్ నెలలో ఎంపిక చేసిన విషయం విదితమే. ఈ అవార్డును శుక్రవారం హైదరాబాద్ లోని ప్రఖ్యాత వేడుకల మందిరంలో సినిమా టీవీ ప్రముఖులు అయిన సంధ్యా జనక్, జబర్దస్త్ నటుడు అప్పారావు, రాజేందర్, మేకల శివ కుమార్, డే స్ప్రింగ్ థియలాజికల్ యూనివర్సిటీ పెద్దలు చైర్మన్ డాక్టర్ డానియల్ కార్తికేయన్, అధ్యక్షులు డాక్టర్ అడ్రైన్ నజేరా చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జైన రమేష్ మాట్లాడుతూ "ఈ గౌరవ డాక్టరేట్ పొందినందుకు ఎంతో గర్వంగా, సంతోషంగా ఉందని, ఈ అవార్డు నాపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయడానికి ప్రోత్సాహంగా ఉంటుందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా ఈ అవార్డు రావడానికి సహాయపడిన ప్రతీఒక్కరికీ, నన్ను ప్రోత్సహించిన పెద్దలకు, మిత్రులకు, నా కుటుంబ సభ్యులకీ, లయన్ సభ్యులకీ, ఆర్యవైశ్య బంధువులకీ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ తోడ్పాటును ఎప్పటికీ ఇలానే ఉంచుతూ నన్ను ఆశీర్వదించాలని జైన రమేష్ తెలియజేశారు.




## ఈవీఎం గోదాం తనిఖీచేసిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



మాసవారి తనిఖీల్లో భాగంగా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోడౌన్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా సంబంధిత అధికారులతో తనిఖీ చేశారు. ముందుగా భద్రతను పరిశీలిస్తూ ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని భద్రత సిబ్బందికి సూచించారు. సీసీ కెమెరాలు పరిశీలించారు. అనంతరం రిజిస్టర్లో సంతకం చేశారు. కలెక్టర్ వెంట జనగామ ఆర్డిఓ గోపిరామ్, తాసిల్దార్ హుస్సేన్, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షణ అధికారి శ్రీకాంత్, ఎలక్షన్ సిబ్బంది, భద్రత సిబ్బంది ఉన్నారు.

# పెన్షన్ దారులు మహాసభను విజయవంతం చేయాలి

<u>నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త</u>

వృద్దులు, వికలాంగులు, వితంతు స్త్రీల పెన్షన్‌దారుల మహాసభను విజయవంతం చేయాలని దివ్యాంగుల వరంగల్ జిల్లా అధ్యక్షుడు నూకల కృష్ణమూరి కోరారు. ఆగస్టు 12వ తేదీన నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపంలో తెలంగాణ రాష్ట్రంలోని 45 లక్షలమంది వికలాంగులు వృద్ధులు, వితంతువులకు మరియు ఆసరా పెంచిందారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన ప్రకారం 2000 పెన్షన్ 4000గా, నాలుగువేలుగా ఉన్న వికలాంగుల పెన్షన్



6000 గా పెంచి ఇస్తామని అధికారంలోకి వచ్చి నేడు ఆ హామీలను అమలు చేయకపోవడం వల్ల పెంచి ఇస్తామన్న పెన్షన్ వెంటనే పెంచి అమలు చేయాలని కోరుతూ జరుగు నర్సంపేటలో నియోజకవర్గస్థాయి వికలాంగుల వృద్ధుల వితంతుల మరియు ఆసరా పెంచిందారుల మహాసభలో సామాజిక ఉద్యమాల రథసారథి పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగహాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల వరంగల్ జిల్లా అధ్యక్షుడు నూకల కృష్ణమూర్తి, వికలాంగుల హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు బాబురాజు యాదవ్, దివ్యాంగుల జిల్లా నాయకులు కొంగ మురళి, మహాజన సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి ప్రణయ దీపు మాదిగ, శ్రీను ఎమ్మార్పీఎస్ నర్సంపేట టౌన్ అధ్యక్షులు నిరంజన్ మాదిగ నర్సంపేట నాయకులు గుడేటి వీరేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మండల పరిషత్‌ను సందర్శించిన డీపీవో

<u>చెన్నారావుపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త</u>



చెన్నారావుపేట మండల పరిషత్ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి శుక్రవారం సందర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సమయత్తం అవుతున్న వేళ డీపీవో కల్పన ఇందుకు సంబంధించిన వాటిని పరిశీలించారు. వార్డుల వారిగా మ్యాపింగ్ చేయటకు కార్యాలయం నుంచి గూగుల్ మీట్ సమావేశాన్ని తీసుకున్నారు. గ్రామ పంచాయతీల్లో త్వరితగతిన హోటల్ మ్యాప్ చేయాలని కార్యదర్శులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీవాణి తదితరులు ఉన్నారు.

## తీజ్ వేడుకల్లో మాజీ జడ్పీఫ్లోర్‌లీడర్

<u>నెక్కొండ, ఆగస్టు 8, ప్రభాతవార్త</u>



మండలంలోని గొట్లకొండలో తీజ్ పండుగ కార్యక్రమంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంగని సూరయ్య, నియోజకవర్గ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య గారు, ధోనికాల సారంగపాణి, నెక్కొండ ఉపసర్పంచ్ వీరభద్రం, సీనియర్ నాయకులు బక్కి కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు రమేష్ , మాజీ సర్పంచ్ వెంకన్న, ముఖ్య నాయకులు దేవేందర్, నెక్కొండ సోషల్ మీడియా ఇంచార్జి చెరుకు లెనిన్, గ్రామం నాయకులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## తీజ్ ఉత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెది

<u>నర్సంపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త</u>



మండలంలోని ఇప్పల్ తండా, ఆకులతండా గ్రామాలలో జరిగిన గిరిజనుల ఆరాధ్య పండుగ తీజ్ ఉత్సవంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని గిరిజనులకు తీజ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నామల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నరసింహ రాములు, మాజీ జెడ్పిటిసి గోపాల్, క్లస్టర్ బాధ్యలు రాంప్రసాద్, మాజీ సర్పంచ్ భాణోత్ శంకర్,భాణోత్ కిషన్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు దారవత్ భద్రూ,కూకట్ల రవి, మరియు బాలాజీ దరావత్ విజయ్,సమ్మా లు,వీరచారి, జాతోత్ రవి పాల్గొన్నారు.

## సొంత ఇంటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**-అధ్యక్షులు చిట్యాల**



<u>నల్లబెల్లి ఆగస్టు 8 ప్రభాతవార్త</u>

అర్హులైన నిరుపేదల సొంత ఇంటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష యమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మేడపల్లి గ్రామంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మాలోతు అంజలి మోహన్ లకు శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాన్ని అందజేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ముగ్గు పోసే కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన చిట్యాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. మాట తప్పని మడమ తిప్పని ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని ఒక్కటొక్కటిగా నెరవేరుస్తున్నాడు అనడానికి నిదర్శనం ఈ అభివృద్ధి పనులే అని ఆయన గుర్తు చేశారు. గత పాలకులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇప్పిస్తామని రాష్ట్రంలో ఏ ఒక్కచోట నిరుపేదలకు ఇండ్లు నిర్మించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారము ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరతగతిన కొనసాగుతుందని లబ్ధిదారులను ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా పారదర్శకంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బైనాల అశోక్ నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ జ్యోతి ఆయా గ్రామల పార్టీ అధ్యక్షులు వంగర వెంకన్న దుగ్యాల సంపత్ రావు రాజు నాగరాజు మద్ది మేడారం జాతర డైరెక్టర్ గోపాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

<u>నల్లబెల్లి, ఆగస్టు 8, ప్రభాతవార్త</u>



రాఖీ పౌర్ణమి సంధర్భంగా నల్లబెల్లి మండల కేంద్రంలో శుక్రవారం ప్రభుత్వ. ప్రైవేట్ పాఠశాలల్లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నల్లబెల్లి శాఖ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులతో విద్యార్థులకు రాఖీలు కట్టించారు. అనంతరం నల్లబెల్లి మండల శాఖ ప్రముక్ మార్తా మార్కండేయ మాట్లాడుతూ రక్షాబంధన్ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.సోదరసోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయతల కు చిహ్నంగా నిలిచే రాఖీ పండుగను మండల కేంద్రంలోని విద్యార్థులందరూ శుక్రవారం ఆనందోత్సాహాల మధ్య వైభవంగా జరుపుకున్నారు. 'నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష, మనం దేశానికి రక్ష అని విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు రాఖీలు కట్టి బంధుత్వాన్ని, ప్రేమను, సౌభ్రాత్రతను చాటారు. బాలికలు బాలురకు రాఖీలు కట్టి వారి రక్షణ బాధ్యతను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రమోద్, కోటి కడియాల విజయ్, ప్రతి పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు, యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ

<u>నెక్కొండ, ఆగస్టు 8, ప్రభాతవార్త</u>



నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కక్కెర లక్షి మ్మ మల్లయ్య ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు భూమిపూజ నిర్వహించారు. హాజరైన నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల పాపిరెడ్డి కదురు సాంబయ్య రామాలయ కమిటీ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గ్రామాలకు శిరీష రాము డైరెక్టర్ కొత్తకొండ గణేష్ కక్కెర్ల నాగయ్య తాళ్లపల్లి భాస్కర్ పొట్లపల్లి వీరస్వామి మూసిన సారయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దార్థలో రక్షాబంధన్ వేడుకలు

<u>చెన్నారావుపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త</u>



చెన్నారావుపేటలోని సిద్దార్థ గురుకుల విద్యాలయంలో సోమవారం ముందుస్తుగా రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు గురుకులంలో బాలికలు, బలురకు రాఖీలు కట్టి సోదరభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కార్ణకర్‌రెడ్డి రక్షాబంధన్ యొక్క ప్రాధాన్యతను వివరించారు. సోదరభావానికి ఆత్మీయ అనురాగానికి రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులు సైతం వేడుకల్లో పాల్గొని రాఖీలు కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ

<u>చెన్నారావుపేట, ఆగస్టు 8, ప్రభాతవార్త</u>

మండలంలోని బాదిత కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈర్యతండాకు చెందిన భూక్యబావ్‌సింగ్ అలాగే చెన్నారావుపేట గ్రామానికి చెందిన పిట్టల ఉప్పలయ్యలు ఇటీవలే మృతిచెందారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే విషయం తెలుసుకొని గ్రామానికి చేరుకొని వారి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మండల పార్టీ అధ్యక్షులు బాల్నె వెంకన్న, మండల అధికార ప్రతినిధి కంది కృష్ణచైతన్య, మండల ఉపాధ్యక్షులు కుసుమ నరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్‌కుమార్, అమ్మ రాజేష్, కార్యదర్శి సాదు నర్సింగరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు కందకట్ల సాంబయ్య, నర్మెట్ట సాంబయ్య, మూడు రమేష్, గుగులోతు రాజేందర్, బోడ మురళీనాయక్, మంద చిన్ను తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీ గురుకులంలో వసతులు మెరుగుపరచాలి

## మైనార్టీ గురుకుల పాఠశాలను సందర్శించిన మాజీ ఎంఎల్ఏ

భూపాలపల్లి, ఆగస్టు08, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన వసతులను మెరుగుపరచాలని మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని మైనార్టీ గురుకుల పాఠశాలను శుక్రవారం సందర్శించారు. పాఠశాలలో వసతులు సరిగా లేనందున విద్యార్థులు సరిగా హాజరు కావటం లేదని, విద్యార్థుల గైర్హాజర్ తగ్గించటం కోసం టీచర్స్, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు.



తరగతి గదులలో సరియైన వెంటిలేషన్ లేదని, గదుల ఎత్తు తక్కువగా ఉన్నందున బెడ్స్ సీలింగ్‌కు తాకటం వలన విద్యార్థులు బెడ్స్‌ను ఉపయోగించటం లేదన్నారు. స్కూల్ ప్రాంగణంలో పిచ్చి చెట్లతో నిండిపోయిందని, దోమలు వ్యాపించి విద్యార్థులు అనారోగ్యం పాలవుతారని అన్నారు. రెసిడెన్షియల్ స్కూల్ నిర్వహణకు అవసరమైన సదుపాయాలు కల్పించి ఏర్పాటు చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా భవనంలో ఏర్పాటు చేయటం పట్ల తీవ్రంగా ఖండించారు. విద్యార్థులకు వసతుల కల్పన విషయంలో జిల్లా కలెక్టర్, యంత్రాంగం స్పందించాలని మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్, నాయకులు సెగ్గెం సిద్దూ, వెన్నంపల్లి కృష్ణమూర్తి, నూనే రాజు, బాలరాజు, రత్నం అవినాష్, బుర్ర రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో గని కార్మికులకు అన్యాయం

భూపాలపల్లి, ఆగస్టు08, ప్రభాతవార్త





పోరాడి సాధించుకున్న తెలంగాణలో సింగరేణి కార్మికులకు అన్యాయం జరుగుతుందని, సీమాంధ్ర అధికారుల ఆదిపత్యంలో సింగరేణి సంస్థ కొనసాగుతుందని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని బాతాల రాజు భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 9 మాసాల నుండి మెడికల్ బోర్డు కోసం వేచిచూస్తున్న కార్మికుల నోట్లో మట్టి కొట్టే విధంగా సీమాంధ్ర అధికారులు గత నెల 30న మెడికల్ బోర్డు నిర్వహించి కార్మికులకు నిరాశ పరచిందని, కేవలం 55 మందిని మాత్రమే పిలిచి ఐదుగురిని మాత్రమే అన్‌ఫిట్ చేసిందన్నారు. దళారి వ్యవస్థకు చెక్కు పెట్టిన అంటూన్న అధికారులు ఈ సారి జరిగిన మెడికల్ బోర్డులో కార్మికులకు ఎందుకు అన్యాయం చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొనసాగుతున్న అగ్ర నాయకుల మద్య కొనసాగుతున్న కోల్డ్‌వార్‌లో కార్మికులకు సమిదలు చేశారని విమర్శించారు. కారుణ్య నియమకాల విషయంలో వయస్సు పెంపుతో తమకు ఉద్యోగాలు వస్తాయని భావించిన కార్మికుల కుటుంబాలకు అధికారులు మొండిచేయి చూపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదంతా జరుగుతున్నా గుర్తింపు, ప్రాతినిద్య సంఘాలకు చెందిన నాయకులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని ఆరోపించారు. సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగినందు వలన కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, ఇటువంటి పరిస్థితి కొనసాగితే పోరాట కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని గట్టయ్య హెచ్చరించారు. నాయకులు దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్, కాసర్ల ప్రసాద్‌రెడ్డి, రాళ్లబండి బాబు, జయశంకర్, నర్సింహారెడ్డి, ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం

గణపురం ఆగస్టు 8 ప్రభాతవార్త

ధర్మారావుపేట శ్రీ ఉమామహేశ్వర దేవాలయంలో శ్రావణ శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకొని సామూహిక వరలక్షి ్మ వ్రతం శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళలు సామూహికంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారని సేవా సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.. శ్రావణమాసం శుక్ల పక్షం పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం వరలక్షి ్మ వ్రతం చేయడం అనవయితీగా వస్తుందని సంప్రదాయమని వరలక్షి ్మ వ్రతం చేస్తే అష్టలక్షి ్మని పూజించిన ఫలితం దక్కుతుందని సంతానం అష్టైశ్వర్యలతో పాటు ప్రేమ కీర్తి శాంతి సంతృప్తి సంతోషం శక్తి కోరుకున్న వరాలు సిద్ధిస్తాయని ఆలయ అర్చకులు లంక కిషన్ శర్మ తెలిపారు.



## ఫ్రొబెల్ మోడల్ పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

గణపురం ఆగస్టు 8 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఫ్రొబెల్ మోడల్ పాఠశాలలో శుక్రవారం ఘనంగా ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా విద్యార్థిని విద్యార్థులకు సాంప్రదాయ రీతిలో నుదుటిన కుంకుమ తిలకం దిద్ది రక్షాబంధన్ వేడుకలు ప్రారంభించారు. అనంతరం విద్యార్థినిలు విద్యార్థులు ఉపాధ్యాయులు నీవు నాకు రక్ష నేను నీకు రక్ష మనమంతా దేశానికి రక్ష అని నినాదాలతో పాఠశాల గ్రౌండ్ లో హోరెత్తించారు స్వీట్లు పంచారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ మాట్లాడుతూ మనమంతా కులమత బేధాలు లేకుండా జరుపుకునే పండుగ మనం ఐక్యంగా ఉండి మన జాతిని మన దేశాన్ని కాపాడుకోవాలని విద్యార్థిని విద్యార్థులు సోదర భావం కలిగి ఉండాలని మన సంస్కృతిని కాపాడుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఘనంగా అబాకస్ డే వేడుకలు రక్షాబంధన్ వేడుకల అనంతరం ఇంటర్నేషనల్ అబాకస్ డే కార్యక్రమాన్ని పాఠశాల ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారి మేధాశక్తిని మెరుగుపరచుకోవడానికి వారిని గణితంలో జ్ఞానాన్ని పొందడానికి ఈ కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ల్యాదల్ల యాదగిరి గౌడ్, పబ్బా శంకర్ గౌడ్, సుంకరి జగన్ రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలకు అనుగుణంగా వాహనాలు నడుపాలి

పర్వతగిరి, ఆగస్టు 8, ప్రభాతవార్త



రోడ్డు భద్రత నియమ నిబంధనల కు అనుగుణంగా వాహనాలు నడుపాలని సిఐ రాజగోపాల్, ఎస్ఐ బి. ప్రవీణ్ అన్నారు. పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలో పర్వతగిరి పోలిస్‌లు డ్రంక్ డ్రైవ్ తనికి, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మందు త్రాగి వాహనాలు నడపడం వలన తొలిన వ్యక్తికి ఎదుటి వ్యక్తులకు ప్రాణాపాయం జరిగే ప్రమాదముంటుందని ద్విచక్ర వాహనం నడిపే వారు తప్పకుండ హెల్మెట్ ధరించాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరు ప్రయాణం చేయరాదని, మైనర్‌లకు తండ్రులు వాహనాలు ఇవ్వవద్దని కోరారు. యువత మత్తు పదార్థాలకు, గంజాయి కి అలవాటు పది జీవితాలను నాశనం చేసుకోవద్దని, తల్లి తండ్రుల ఆశయాలకు అనుగుణంగా మంచి మార్గం లో పోయి జీవితం లో పై కి రావాలన్నారు. ఈ సందర్భంగా డ్రంక్ డ్రైవ్ తనిఖీల్లో ఇద్దరు త్రాగి నడిపినందున వారి ద్విచక్ర వాహ నాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. కానిస్టేబుల్, హోమ్ గార్డ్ లు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఉపాధ్యాయ అవార్డుల కోసం ధరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లి, ఆగస్టు08, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ జిల్లా, మండల పరిషత్, కస్తూర్బా గాంధీ, ఆదర్శ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2025 ఎంపిక కోసం అర్హత కలిగిన వారు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి యం రాజేందర్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 9న నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవార్డుల కోసం ఈనెల 23లోపు రెండు ప్రతుల ప్రతిపాదనలు పంపాలని కోరారు.

## వెంకటేశ్వర ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

భూపాలపల్లి, ఆగస్టు08, ప్రభాతవార్త



భూపాలపల్లి మంజూర్‌నగర్‌లోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారంను పురస్కరించుకొని సామూహిక శ్రీ వరలక్ష్మి మాత వ్రతంను ఆలయ అర్చకులు శ్రీహిమాన్స్ త్రివేది ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ, ఆలయ ధర్మకర్త గండ్ర వెంకటరమణారెడ్డి, గండ్ర జ్యోతి దంపతులు, భక్త జనులు అధిక సంఖ్యలో పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రక్షాభందన్ పురస్కరించుకొని మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డికి భక్తులు రాఖీ కట్టి రక్షాభందన్ కార్యక్రమంను వైభవంగా నిర్వహించారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

భూపాలపల్లి, ఆగస్టు08, ప్రభాతవార్త



ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన నిరుపేద కుటుంబానికి ప్రోఫేసర్ జయశంకర్ ఫౌండేషనన చైర్మన్ అయితి మారుతి ఆర్థిక సహాయం అందజేసి అండగా నిలిచారు. భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామానికి చెందిన బెల్లంకొండ రమేష్ కుటుంబం కూలీ పనిచేసుకుంటూ ముగ్గురు పిలల్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల



విద్యుత్ షార్ట్ సర్క్యూట్ మూలంగా గుడిసెల కాలిపోయి సర్వం కోల్పోయారు. ఈ విషయం తెలుసుకున్న ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి శుక్రవారం వారి కుటుంబా న్ని పరామర్శించి వారి పిల్లలకు బట్టలు, 25 కిలోల బియ్యం, రెండు వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబాల జగదీష్, మిడిదొడ్ల రఘు, అంబాల శ్రీకాంత్, బెల్లంకొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సోదర,సోదరి ప్రేమబంధానికి ప్రతీక రాఖి

**-రాఖీల కొనుగోళ్లలో మహిళలు బిజి**


**-కళకళలాడుతున్న రాఖి దుకాణాలు**

*మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:*

సోదర, సోదరి బంధానికి ప్రతీక రాఖిపౌర్ణమి వేడుక. ఈ రాఖి పండుగ సోదరుడు, సోదరిల మధ్య షరతుల్లేని బంధాన్ని తెలియజేస్తుంది. రాఖి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని మహిళలు కొనుగోళ్లలో బిజిబిజి అయ్యారు. మున్సిపాలిటి పరిధిలోని నెహ్రూసెంటర్, ఇందిరాగాంధీ సెంటర్, శ్రీనివాస టాకీస్ సెంటర్, తొర్రూరు బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్, ఇల్లందు బైపాస్‌రోడ్‌లో రాఖిల దుకాణాలు వెలిశాయి. శనివారం రాఖి పౌర్ణమిని పురస్కరించుకొని రాఖి దుకాణాలు, సీట్ల దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. మహిళలు తమ మెట్టినింటి నుండి తన సోదరునికి రాఖి



కట్టడానికి పుట్టినింటికి వస్తున్నారు. దీంతో జిల్లాలోని ఆర్టీసీ బస్సులు, ఇతర ప్రైవేట్ వాహనాలు మహిళలతో కిక్కిరిసిపోయాయి. నేడు ఉదయాన్నే తల స్నానాలు ఆచరించి పూజా కార్యక్రమాలు నిర్వహించి తమ సోదరునికి రాఖి కట్టి స్వీట్లు తినిపించి తమ సోదర భావాన్ని స్మరించుకుంటారు. రాఖి పౌర్ణమి దేశమంతటా నిర్వహించుకునే గొప్ప పండుగ. తెలంగాణ రాష్ట్రంలోనే గాక ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ పండుగను అధిక ప్రాధాన్యత ఇస్తారు. తమ సోదరుడు ఎంత దూరం ఉన్నా సూదూర ప్రాంతాలను సైతం లెక్కచేయకుండా వెళ్లి మహిళలు రాఖిలు కట్టి తమ అభిమానాన్ని చాటుకుంటారు. రాఖి కట్టి తమ సోదరున్ని జీవనప్రమాణాన్ని పెంచేవిధంగా దీవిస్తుంటారు. ఇంటి ఆడబిడ్డ దీవెనతో ఆ కుటుంబం మొత్తం సుఖసంతోషాలతో, అష్టఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని ప్రగాఢ విశ్వాసం. ఈ ఆచారం పురాతనం నుండి వస్తుంది. రాఖిలు కట్టిన సోదరిమణులకు సోదరులు తమకు తోచిన విదంగా కానుకలు అందజేసి వారి అభిమానాన్ని వారు చాటుకుంటారు.



మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు


## త్వరలో బీజేపీలోకి భారీ చేరికలు

*బయ్యారం,ఆగస్టు8,ప్రభాతవార్త:*

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాషాయదళం వలసలపై ఫోకస్ పెట్టి సీక్రెట్ ఆపరేషన్ చేస్తున్నట్లు సమాచారం. గుట్టుచప్పుడు కాకుండా మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలకు గాలం వేసింది. అది కూడా ఇద్దరో ముగ్గురో కాదు ఏకంగా 22మంది మాజీ నాయకులను బుట్టలో వేసుకునే పనిలో పడ్డారు. ఇది ఇలా ఉంటే బిజెపి పార్టీకి బయ్యారం మండలంలో మాస్టర్ స్ట్రోక్ ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే బిజెపిలో చేరేందుకు 22మంది ఇతర పార్టీల ముఖ్య నాయకులు సిద్ధంగా ఉన్నారని బిజెపి నాయకులు తుమ్మల శ్రీనివాస్, నాయిని శ్రీనివాస్‌లు సూచనప్రాయంగా తెలిపినట్లు సమాచారం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో నాయకులు కమలం తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. అయితే ఆ 22మంది ఎవరో చెప్పేందుకు తుమ్మల శ్రీనివాస్ నిరాకరిస్తున్నారు. వారిలో కొందరు త్వరలో పార్టీలో చేరుతారని, మిగతా వారికోసం చర్చలు జరుగుతున్నట్లు చెబుతున్నారు. ఈ నెల 27 తర్వాత నిత్య చేరికలు ఉంటాయన్నారు.

## సుభద్రమ్మ పోరాట త్యాగం మహిళా ఉద్యమానికి స్ఫూర్తి

*గార్ల,ఆగస్టు8,ప్రభాతవార్త:*




మండల మొదటితరం కమ్యూనిస్టు యోధురాలు సుభద్రమ్మ చేసిన పోరాట త్యాగం మహిళా ఉద్యమానికి స్ఫూర్తిగా నిలుస్తుందని సిపిఎం సీనియర్ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం అన్నారు. శుక్రవారం స్థానిక మంగపతి రావు భవన్‌లో ఏర్పాటు చేసిన సుభద్రమ్మ 5వ వర్ధంతి సభలో ఆమె చిత్రపటానికి ఆమె కోడలు ఉమావతి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ సుభద్రమ్మ చిన్నతనం నుండే విప్లవ భావాలు అలవర్చుకొని రజాకార్ల అరాచకాలపై సాయుధ పోరాటం చేస్తున్న కమ్యూనిస్టు నాయకులకు సద్దిమూటలు చాటుగా తీసుకెళ్లి వారి ఆకలి తీర్చారన్నారు. వ్యవసాయ, రైతుకూలీల సమస్యలపై పోరాటాలు నిర్వహించారన్నారు. తన తుదిశ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీలో ఉండి కళాకారులను, కార్యకర్తలను ఆదరించారన్నారు. తన కుటుంబ సభ్యులను సైతం ఉద్యమంలో పనిచేసే స్ఫూర్తిని నింపారన్నారు. ఈ వర్ధంతి సభలో జిల్లా కార్యవర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, సత్యవతి, వీరస్వామి, నాగమణి, లోకేశ్వరరావు, మౌలానా, శ్రీను, రామకృష్ణ, వీరభద్రం, నాగరాజు, అశోక్, మల్లయ్య, సర్వర్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు

*మహబూబాబాద్ టౌన్,ఆగస్టు8,ప్రభాతవార్త:*

రక్షాబంధన్, ఆగస్టు-15 వేడుకల సందర్భంగా జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు డిఎస్పి తిరుపతిరావు ఆధ్వర్యంలో శుక్రవారం బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, మదర్‌థెరిస్సా సెంటర్, శ్రీనివాస సెంటర్, నెహ్రూ సెంటర్ రద్దీ ప్రాంతాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పట్టణ పోలీసులు జిల్లా బాంబ్ స్క్వాడ్, డాగ్ టీంలతో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో టౌన్ ఇంచార్జ్ సిఐ సర్వయ్య, ఎస్సైలు ప్రశాంత్, శివ, అశోక్, మౌనిక, బాంబ్ స్క్వాడ్ సిబ్బంది అంజయ్య, అశోక్, డాగ్ హ్యాండ్లర్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## గార్లలో ఘనంగా వరలక్ష్మి వ్రతం పూజలు

*గార్ల,ఆగస్టు8,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లాలోని గార్ల మండలంలో శుక్రవారం మహిళలు వరలక్ష్మి వ్రతం, కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని లక్ష్మినారాయణ స్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ఘనంగా లక్ష్మి సహస్రనామ కుంకుమ పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి తిరుమంజనం చేసి పట్టువస్త్రాలను, పుష్పాలను అలంకరించి పూజా మండపంలోకి వేంచేయించి అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఊరుగొండ పాండు-కళ్యాణి దంపతులు అమ్మవారికి వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో బోనగిరి విజయలక్ష్మి, కవిత, లక్ష్మి శ్రావణి, చందా సంధ్య, భూక్య రాణి తదితరలు పాల్గొన్నారు.

**-సీతంపేటలో...**

మండలంలోని సీతంపేట గ్రామ రామాయలంలో శ్రావణశుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో బుడిగ శ్రీదేవి, జబ్బా విజయ, కందెరబోయిన హేమలత, సాదుల మౌనిక, బానోత్ రుక్మిణి, లలితా కుమారి, సూరపు రెడ్డి రమ్య, శెవ్వగాని ఉమ పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్న మోడీ ప్రభుత్వం

*మహబూబాబాద్ టౌన్,ఆగస్టు8,ప్రభాతవార్త:*

దేశ రాజ్యాంగాన్ని సైతం మోడీ ప్రభుత్వం ఉల్లంఘిస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ఆరోపించారు. శుక్రవారం కేంద్రప్రభుత్వానికి వ్యతిరేకంగా వివేకానంద సెంటర్‌లో దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపితో ఎన్నికల సంఘం చేతులు కలిపి లోక్‌సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మోసపూరిత మోసానికి పాల్పడ్డారని విమర్శించారు. వెంటనే బిజెపి మోసపూరిత విదానాన్ని విడనాడాలని లేనియెడల కేంద్ర ప్రభుత్వానికి పతనం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సూర్ణపు సోమయ్య, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, రాజమౌళి, రామ్మూర్తి, సీతారాంనాయక్, రావుల రాజు, నాగన్న, యాకయ్య, భాగ్యమ్మ, తోట శ్రీనివాస్, శ్రీను, వెంకన్న, మహేందర్, రజాక్, ఉపేంద్ర, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## మహిళల జీవితాల్లో వరలక్ష్మి వ్రతం ముఖ్య ఘట్టం

*మహబూబాబాద్ టౌన్,ఆగస్టు8,ప్రభాతవార్త:*



ప్రతి మహిళ జీవితంలో వరలక్ష్మి వ్రతం ముఖ్య ఘట్టమని మున్సిపాల్ మాజీ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే సతీమణి భూక్య ఉమామురళినాయక్ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు శంతన్ రామరాజు నివాసంలో జరిగిన వరలక్ష్మి వ్రతంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేసి పూలు, పసుపుకుంకుమలతో ఆశీర్వాదం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రావణ మాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతం చేసుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం అన్నారు. వరాలిచ్చే దేవతగా, తమ పసుపుకుంకుమలు బాగుండాలని ప్రతి స్త్రీ చేసే వ్రతమే వరలక్ష్మివ్రతం అన్నారు. కుటుంబ సభ్యులు, బిసి కాలనీవాసులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ జన్మదిన వేడుకలు

*మహబూబాబాద్ టౌన్,ఆగస్టు8,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మం ప్రవీణ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు ముస్తాఫా ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సమీపంలో కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రవీణ్ ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంకాయలపాటి రామారావు, చిందిరాల జ్ఞానేశ్వర్, కళ్లెం వీరారెడ్డి, భూక్య శ్రీను, ధరావత్ శ్రీను, విక్రమ్, చంటి, అనిల్, భరత్, ఉదయ్, హరీష్, రాకేష్, అజయ్, అజ్జు(జనతా గ్యారెజ్), ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

నెల్లికుదురు,ఆగష్టు 8,ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి చదువుతో పాటు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ఇంచార్జ్ ప్రిన్సిపాల్ భూక్యా నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత పైన ఆధారపడి ఉన్నదని, కావున యువత చెడు అలవాట్ల జోలికి పోకుండా, సన్మార్గంలో నడిచి దేశ పునర్నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. సమగ్ర మూర్తిమత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, సానుకూల దృక్పథం, సమయ పాలన, లక్ష్య సాధన వంటివి ఎన్.ఎస్.ఎస్ ద్వారానే సాధ్యపడుతుందని అన్నారు. కావున ప్రతి విద్యార్థి ఎన్.ఎస్.ఎస్ లో చేరాలని విద్యార్థులకు సూచించారు. సమాజంపై అవగాహన ఏర్పరచుకోవడం, సమస్యలకు పరిష్కార మార్గాలు వెతకడం, వాటి నివారణకు కృషి చేయడం పౌరుని బాధ్యతలు పెంపొందించడంలోను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కృషి చేయాలన్నారు. ఎన్ఎస్ఎస్ యొక్క లక్ష్యం, ఆవశ్యకత విద్యార్థుల యొక్క పాత్రపై వివరించారు. విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేయడం జరిగింది కళాశాల అధ్యాపకులు వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, బాబు, సతీష్ యాకన్న అధ్యాపకేతర బృందం సైదా, లక్ష్మణ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అజయ్, సలీం, అక్షయ్, కార్తీక్, మోనిక, అక్షిత, ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్

జనగామ కల్చరల్, ఆగష్టు 8 ప్రభాతవార్త :



జనగామ పట్టణంలోని వివిధ కళాశాలలో అఖిల భారతి విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జనగామ శాఖ ఆధ్వర్యంలో వివిధ కళాశాలలో శుక్రవారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు తోట హృతిక్‌సాయి మాట్లాడుతూ విద్యార్థులలో సోదర భావం పెంపొందించాలని, ప్రతి సంవత్సరం వివిధ కళాశాలలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా జనగామలోని పలు కళాశాలలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామన్నారు. నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష మనమందరం ఈ దేశానికి రక్ష అంటూ ప్రతి కళాశాలలో ప్రతివిద్యార్థికి సమాజంపై స్పృహ ఉండాలని ఒకరికొకరం రక్షించుకుంటూ అందరం ఈ సమాజంలో జరుగుతున్న అకృత్యాలపై అరికట్టే విధంగా కలిసికట్టుగా నడుం బిగించాలని అన్నారు. రాబోయే తరానికి ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మన అందరిపై ఉంటుందని, ఈతరం విద్యార్థులు దేశ సేవలో మమేకం అవ్వాలని, ఈ దేశాన్ని రక్షించాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. యొక్క కార్యక్రమంలో నాయకులు గణేష్, అజయ్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కడియం కృషితోనే నిండిన చెరువులు

రఘునాథపల్లి, ఆగష్టు 8 ప్రభాతవార్త :



స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరువతో నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీరు అందించేందుకు కృషి చేస్తున్నారని, అలాగే రఘునాథపల్లి మండలంలోని అన్ని చెరువులను జరిగిందని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు లింగాలజగదీష్ చందర్‌రెడ్డి లు అన్నారు. శుక్రవారం మండలంలోని మండలగూడెం గ్రామంలో మల్లిక చెరువు మత్తడి పోస్తుండడంతో గోదావరి నీళ్లకు మేరుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిపథంలో నడుస్తుందని, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గం అభివృద్ధిలో ముందంజలో ఉందని. కడియం చొరవతో 800కోట్ల తో నియోజకవర్గ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలనాయకులు నామాల బుచ్చయ్య, తోటకూరి రమేష్, దేగల రాజశేఖర్, ఉతేపు సత్యనారాయణ, కుమార్ రఘుపతి, చెంద్రయ్య, ముప్పిడి లక్ష్మణ్, శంకరి రాజు, పిట్టల వెంకటేష్, ఎండి మస్తాన్, ప్రశాంత్, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ఇండ్లు మంజూరు

తరిగొప్పుల, ఆగష్టు 8 ప్రభాతవార్త :



తరిగొప్పుల మండలంలోని కనీల కుంట్ల కాలనిలో మంజూరైన లబ్ధిదారుల నూతన గృహాల నిర్మాణానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిలి జగన్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ముగ్గు పోసి కొబ్బరికాయలు కొట్టి, భూమి పూజ చేశారు. జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జనగామ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్న ఏకైక నాయకుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి అని, ఇల్లు రాక ఇబ్బంది పడుతున్న కొంతమంది నిరుపేదలకు ఎమ్మెల్యే కోటా కింద ఇండ్లు మంజూరు చేయించారని,జనగామ నియోజకవర్గంలో ప్రజలకు అండగా నిలిచి, తన సొంత ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ఇండ్ల లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి చిలువేరు లింగం,మాజి ఎంపీటీసీ జుమ్లాల్ నాయక్,గ్రామశాఖ అధ్యక్షుడు అంకం రాజారాం,బూస యాదయ్య,ఏడేళ్ళ శ్రీనివాస్ రెడ్డి,నేతుల సత్తయ్య,ఆవుల కనకయ్య,సుంకరి యాదయ్య, రవి, కలకుంట్ల పెద్ద రాజు,దండెబోయిన రాములు, బాలరాజు, సుంకరి యాదగిరి, వెంకటేష్,కలకుంట్ల రాజు, కర్ణాకర్, కనుకరాజు, సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

నర్మెట, ఆగష్టు 8 ప్రభాతవార్త :



శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని నర్మెట మండలకేంద్రంలోని సంతోషిమాత ఆలయంలో శుక్రవారం మహిళలు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి పసుపు కుంకుమలతో వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. ప్రయాగ నాగభూషణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్రతాలలో సంధ్య, గీత, మల్లాడి రేణుక, గుర్రాల పద్మ, సారాభూ సరిత, గంగం లత, దన్నారపు శోభ, గోపగోని శోభారాణి, చౌడవరపు విజయ, ఆవిడపు శోభారాణి, గోపగోని మాలతి, దన్నారపు మమత, స్వరూప, మడికొండ లావణ్య, ఆనందాసు స్వాతి, ముక్కెర ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## పంటల సాగులో రైతులు మేలుకోలు పాటిస్తే అధిక దిగుబడులు

నరసింహుల పేట, ఆగష్టు 8,ప్రభాతవార్త




పంటల సాగులో రైతులు మేలుకోలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని మండల వ్యవసాయ శాఖ అధికారి వినయ్ కుమార్ రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని అక్కిరాల జయపురం గ్రామాలలో రైతులు సాగు చేసిన వరి పత్తి పంటలను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు నాలుగు రోజుల నుండి వస్తున్న కురుస్తున్న వర్షాల కారణంగా పత్తి పంటకు నష్టం వాటిల్లి అవకాశం ఉన్నందున ఈ పంటలు కాపాడుకునేందుకు పత్తి చేనులో నీటిని తీసివేయాలని నాటిన 20 25 రోజుల దశలో ఉన్న పంటకు 25 కిలాల యూరియా 10 కిలోల పొటాషి ఎరువులను మొక్కకు ఐదు నుండి ఏడు సెంటీమీటర్లు దూరంలో వేయాలని రైతులకు సూచించారు.

## హామీలు అమలుపరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

నరసింహుల పేట.. ప్రభాత వార్త ఆగష్టు 8...



గత ఎన్నికల్లో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన అనంతరం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యా నాయక్ అన్నారు. మండలంలోని పెద్ద నాగారం స్టేజి ఆజాతండకు చెందిన భూక్య రవి సుజాత కుమార్తె రూప వినయ్ వివాహ వేడుక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు కేవలం మాటలతో తప్ప ఆచరణలో అమలు చేసింది శూన్యం అన్నారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి వీరస్వామి జయపాల్ రెడ్డి కొమురెల్లి లింగ నాయక్ ప్రవీణ్ మహేష్ సురేష్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బుగులు వేంకటేశ్వరాలయంలో వరలక్ష్మీవ్రతం

చిల్పూర్, ఆగష్టు 8 ప్రభాతవార్త :

చిల్పూర్ మండలకేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని శ్రీ స్వామివారి సన్నిధిలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు వైభవంగా నిర్వహించారు. సామూహిక వరలక్ష్మి వ్రతంలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా వివిధ గ్రామాల, పట్టణాల భక్తులు తండోపతండాలుగా ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకుని వరలక్ష్మి వ్రతాన్ని వీక్షించారు. దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ధర్మకర్తలు గణగోని రమేశ్, గోలి రాశేఖర్, వేముల వెంకటేశ్వర్లు ఆలయ ఈవో లక్ష్మిప్రసన్న, అర్చకులు రవీందర్ శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అడవి బిడ్డలకు వందనం నేడు అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవం

*కొత్తగూడ ఆగస్టు 08 ప్రభాత.*



ప్రకృతితో మమేకమైన జీవనం వారిది. కల్మషం లేని మనస్సు వారి సొంతం. డోలు చప్పుల్లు, నృత్యాలు, గుస్సాడి వేషధారణల మేళవింపు గిరిజనుల జీవన శైలి.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా ఆదివాసీల జీవనస్థితిగతుల్లో చెప్పుకోదగిన అభివృద్ధి కనిపించదు. నేటికి వైద్యం, విద్య, మౌలికవసతుల కల్పన వంటి వాటికి గిరిజన గ్రామాలు దూరంగానే ఉన్నాయి. ఈనేపథ్యంలో ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం ఐక్యరాజ్యసమితి ఆగష్టు 9వ తేదీని అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవంగా ప్రకటించింది. అప్పటినుంచి ఐక్యరాజ్యసమితిలోని 'డిపార్టుమెంట్ ఆఫ్ ఎకనమిక్స్ అండ్ సోషల్ ఎఫైర్స్ ఇండిజినియస్ పీపుల్స్' విభాగం ఆధ్వర్యంలో ఆదివాసీల దినోత్సవాన్ని నిర్వహిస్తూ వస్తున్నారు. నేడు అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవం సందర్భంగా వారికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..75 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ఎన్నో ప్రభుత్వాలు, ఎందరో పాలకులు మారినా అడవి బిడ్డల బతుకులు మారడంలేదు. అడవి తల్లిని వదిలి బయటకు రావడానికి గిరిజనులు ఇష్టపడరు. కష్టమైనా.. నష్టమైనా అడవి తల్లిని నమ్ముకుని జీవనం సాగిస్తుంటారు. నేటికి ఆదివాసీల గ్రామాల్లో రవాణా వ్యవస్థ సరిగ్గాలేదనది వాస్తవం. ఇలాంటి పరిస్థితుల్లో ఒక ఆదివాసీ బిడ్డను దేశానికి రాష్ట్రపతిగా ఎన్నుకుని ఆదివాసీలకు తగిన గౌరవం ఇచ్చిన ఘనత భారతదేశ ప్రజాస్వామ్యానికే దక్కుతుంది. 75 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో ఒక ఆదివాసీ మహిళ భారత రాష్ట్రపతి పీఠమెక్కడం బ్యూటీ ఆఫ్ డెమెక్రసీగా చెప్పుకోవచ్చు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం గిరిజనుల సాధికారత కోసం అనేక కార్యక్రమాలను తీసుకొచ్చి.. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాయి. దేశవ్యాప్తంగా గిరిజన ప్రజలకు ఆరోగ్య భద్రత తో జీవనోపాధి కల్పించడానికి తన వంతు ప్రయత్నం చేస్తోంది. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతోమంది గిరిజన నాయకులు ప్రముఖ పాత్ర పోషించారు. ఆదివాసీల దినోత్సవం ప్రాముఖ్యత: ప్రపంచంలోని దాదాపు 70 దేశాల్లో ఆదివాసీలు నివసిస్తున్నారు. వీరి సంఖ్య సుమారు 370 మిలియన్ల అంటే 37 కోట్ల మంది. విశ్వంలో సుమారు 5వేల ఆదివాసీ తెగలుండగా.. భారత్ లో 705 గిరిజన తెగలను అధికారికంగా గుర్తించారు. భారత దేశంలో 104 మిలియన్ల ఆదీవాసీలుండగా.. దేశ జనాభాలో వీరు 8.6 శాతం, ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా గ్రీన్ ల్యాండ్ లో 88 శాతం మంది ఆదివాసీలుండగా.. ఫ్రెంచ్ పొలినేషియాలో 80 శాతం మంది ఆదివాసీలున్నారు. ఇండోనేషియాలో 60 మిలియన్లు, ఇథోపియాలో 15.7 మిలియన్ల ఆదివాసీ జనాభా ఉన్నారు.

# ఎరువుల కృత్రిమ కొరతను సృష్టించొద్దు

*గంగారం ఆగస్టు08ప్రభాతవార్త*


విద్యార్థిని, విద్యార్థుల యొక్క మేదస్సును వెలికి తీయాలిగంగారం మండలంలోనీ ఫర్టిలైజర్ షాప్, కేజీబీవీ, ఎంపీడీవో కార్యాలయాలల ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ::(ఇంచార్జ్) కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోశుక్రవారం గంగారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం లో అకస్మికంగా తనిఖీ చేశారు డిమాండ్కు అనుగుణంగా ఉన్న నిలువలను పరిశీలించారు, స్టాక్ వివరాలను, ఆన్లైన్ తదితర వివరాలను డీలర్లను అడిగి తెలుసుకున్నారు, ప్రస్తుత సీజనుకు అనుగుణంగా జిల్లాలో తగినన్ని ఎరువులు విత్తనాలు ఉన్నాయని ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించాలని చూస్తే వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు, రైతులతో స్వయంగా మాట్లాడుతూ వారికి కావలసిన సమాచారాన్ని అందించారు రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లాలో ముందస్తుగా ఎరువులు విత్తనాలు యూరియా డిఏపి తదితర ఫర్టిలైజర్స్ లో వ్యవసాయ శాఖ సిద్ధంగా ఉంచుకోవడం జరిగిందని తెలిపారు, కల్తీ విత్తనాలు అమ్మిన, అధిక ధరలకు విక్రయించిన, ప్రభుత్వం సూచించిన ప్రకారం సంబంధిత వ్యక్తులపై శాఖపరమైన చర్యలు తీసుకుని లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని అన్నారు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది క్రమం తప్పకుండా సంబంధిత అధికారులతో కలిసి ఎరువుల దుకాణాలను తనిఖీ చేయాలని సూచించారు, విద్యార్థినీ విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పెంచే విధంగా వారి మేధస్సును వెలికి తీయాలని అందుకు అనుగుణంగా ప్రభుత్వం కల్పించినటువంటి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ క్లాసులు ఏఐ ద్వారా విద్యా బోధనలను కొనసాగించాలని ఆయన సూచించారు, ప్రభుత్వం కల్పించిన డైట్ మెను ప్రకారం పక్కాగా నాణ్యత ప్రమాణాలతో హల్పాహారం మధ్యాహ్న భోజనం రాత్రి భోజనం స్నాక్స్



అందించాలని ఆదేశించారు, పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకుంటూ సానిటేషన్ నిర్వహించాలని, మరుగుదొడ్లను తరగతి గదులను డైనింగ్ హాల్ కిచెన్ షెడ్ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు, పిల్లలకు షెడ్యూలు ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు,ప్రత్యేక అధికారులు వసతి గృహాలను క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు, వసతి గృహంలోని డైనింగ్ హాల్ క్లాస్ రూమ్ టాయిలెట్స్ స్టోర్ గది పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో స్వయంగా మాట్లాడారు, మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండ్ సంబంధిత పనులను వెంటనే పూర్తి చేయాలని ప్రజలకు అందించే సేవలలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు, గంగారం మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ గా ఎంపిక అయినందున ఉత్తమ ఫలితాలు అందుకోవడం జరిగిందని అందుకు అనుగుణంగా మండల స్థాయి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అజ్మీర్ శ్రీనివాస రావు ,ఎంపీడీవో మునవర్ బిగ్, తదితరులు ఉన్నారు,

# కేసముద్రంలో రైలుబోగీ దగ్ధం

*కేసముద్రం, ఆగస్టు 8, ప్రభాతవార్త*



కేసముద్రం రైల్వే స్టేషన్ వద్ద జరిగిన అగ్నిప్రమాదంలో ఒక రైతుబోగీ దగ్ధమైన సంఘటన గురువారం అర్ధరాత్రి జరిగింది. రైల్వేస్టేషన్ వద్ద మూడవ లైన్ పనులు జరుగుతున్న క్రమంలో అక్కడ నిలిపి ఉన్న విశ్రాంతి బోగీలో ఒక్కసారిగా మంటలు చెలరేగి బోగీ పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో బోగీలో ఉన్న నలుగురు ఉద్యోగులు అప్రమత్తమై సురక్షితంగా బయటపడ్డారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం సంభవించి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. వెంటనే అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేసారు. ఈ ఘటనపై జరుగుతున్న విచారణ అనంతరం పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా రైల్వే ఛీప్ ఇంజనీర్ ఆంజనేయులురెడ్డి శుక్రవారం కేసముద్రం రైల్వే స్టేషన్‌కు ఆకస్మికంగా సందర్శించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన జెఇ పివి సురేష్‌పై ఆగ్రహం వ్యక్తం చేసారు. వెంటనే అతనిని విధుల నుండి రిలీవ్ చేసి నాందేడ్ డివిజన్‌కు పంపించాలని డివిజనల్ ఇంజనీర్‌ను ఆదేశించినట్లు తెలిసింది.

# గిర్నితండాలో పోలీసుల కార్డన్‌సెర్చ్

*కేసముద్రం, ఆగస్టు 8, ప్రభాతవార్త*

కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని గిర్నితండాలో శుక్రవారం ఉదయం పోలీసులు కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పత్రాలు లేని 40 వాహనాలు, గుడుంబా తయారీకి ఉపయోగించే రెండు క్వింటాళ్ల నల్లబెల్లం, 50 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని వెయ్యి లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు మాట్లాడుతూ నేరాల నిర్మూలన కొరకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజల రక్షణ, భద్రత పోలీసుల భాధ్యత అన్నారు. కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా ఎవరు కనిపించినా పోలీసులకు వెంటనే సమాచారమివ్వాలని కోరారు. యువత చెడు అలవాట్లకు బానిస కావద్దని, సైబర్ మోసాలు, నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. తక్షణ పోలీస్ సహాయం కొరకు ఏర్పాటు చేసిన డయల్ 100ను ఉపయోగించుకోవాలన్నారు. పోలీసు, ఎక్సైజ్‌శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్డన్ సెర్చ్‌లో ఆయా శాఖల సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమాలకు పాలు పడితే కఠిన చర్యలు తప్పవు

*కొత్తగూడ ఆగస్టు 08 ప్రభాత వార్త*

అక్రమాలకు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్య ప్రకాష్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని కొత్తపెల్లి గ్రామపంచాయితీలో జిల్లా ఎస్పీ ఆదేశాలతో డీ ఎస్ పి సూచన మేరకు కార్డెన్ సెర్చ్ నిర్వహించామన్నారు. గుడుంబా స్థావరాలపై దాడి చేసి బెల్లం పానకాన్ని నిర్వీర్యం చేసి, సరైన పత్రాలు లేని పది ద్విచక్ర వాహనాలను అదుపులో తీసుకున్నారు. ఈ దాడుల్లో కొత్తగూడ ఎస్ఐ రాజ్ కుమార్ గంగారం ఎస్ఐ రవి కుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సహజ విపత్తులను ఎలా తప్పించుకోవాలో శిక్ష

*కొత్తగూడ ఆగస్టు 08 ప్రభాతవార్త*

సహజ మానవ కారక విపత్తులపై ఎన్ డి ఆర్ ఎఫ్ ( నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద తహశీల్దార్ రాజు, ఎస్సై రాజకుమార్, ఎం పీ ఓ రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం సహజ, మానవకారక విపత్తుల పై భూకంపం, తుఫాను, వరదలు, అగ్ని ప్రమాదాలు, తదితర వైపరీత్యాల సందర్భంగా ఆ ఘటనలను నివారించడం, నియంత్రించడం, ప్రతి స్పందించడం గురించి తెలియజేశారు. వైపరీత్యాల సందర్భంగా వినియోగించే సాధనాలు, వాటి పనితీరు మరియు బాధితులకు సహాయ సహకారాలు అందించి ప్రాణ మరియు ఆస్తి నష్టాలను ఎలా తగ్గించవచ్చో క్షుణ్ణంగా అవగాహన చేశారు. రెవెన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఆశ వర్కర్లు , అంగన్వాడీ టీచర్లు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

*గంగారం ఆగస్టు08 ప్రభాతవార్త*

గంగారం మండల కేంద్రము లో శనివారం నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించటానికి మండలంలోని ఆదివాసీ దొర,పటేలు, యువజన సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,పేసా కమిటీ మొబిలైజర్లు ఆదివాసీ ప్రజలు నేడు నిర్వహించే ఆదివాసీ దినోత్సవాన్నిఅధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసీ ఉద్యోగుల సంఘము గౌరవ అధ్యక్షుడు మూడీగా రాంచెందర్,ఆట గౌరవ అధ్యక్షుడు సువర్ణపక పాపారావు మండల ప్రజలకు పిలిపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఉద్యోగులు మొల్కం లక్షి మ్మనర్సు,చుంచ శ్రీనివాస్,తుడుందెబ్బ మండల నాయకులు పెనక వెంకన్న,జోగ రాహుల్, ఈసం శ్యామ్ రావు,సిద్దబోయిన సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో మళ్లీ పులి సంచారం

*కొత్తగూడ ఆగస్టు 08 ప్రభాత వార్త*

మండలంలో రాంపూర్ అటవి లోని వాచ్ టవర్ ప్రాంతంలో పులి అవును బలి తీసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. అటవి శాఖ అధికారులు శుక్రవారం అటవీ లో సంచారిస్తుంటే కళేబరాలతో ఉన్న ఆవును చూసి ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వర్షాకాల సీజన్ కావున పులి పంజా కనబడడంతో పులి మళ్లీ తిరుగుతుంది అని భయంతో అడవి శాఖ ఉన్నత అధికారి వజ హాత్ కు సమాచారం అందజేయడంతో ఆయన ఆదేశాలతో విశాఖ అధికారులు మండల పశువైద్యాధికారి శ్రీకాంత్ తీసుకొని సంఘటన వద్ద కళేబరాలతో ఉన్న అవును పంచనామా చేశారు. ఆవును చంపింది గుర్తుతెలియని మృగం ఉండొచ్చు అని తెలిపారు. అటవీ శాఖ అధికారి సంఘటన స్థలాన్ని పరిశీలించగా పులి పంజాలు కనబడడంతో పులి అడవుల్లో సంచారిస్తున్నట్లు తెలిపారు. సీసీ కెమెరాలను ఆయా ప్రాంతంలో చెట్లకు అమర్చామని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అడవి లోపలికి పశువులను, గొర్రెలను మేకలను, తీసుకు ప్రజలు వెళ్లొద్దని హెచ్చరించారు.

# పేకాడుతున్న నలుగురి అరెస్టు

*గూడూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురిని శుక్రవారం అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు గూడూరు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో కొంతమంది పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు అక్కడికి చేరుకోవడం జరిగిందని, ఆ సమయంలో పేకాడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని వారి నుండి ప్లేయింగ్‌కార్డులతో పాటు రూ.2 వేల నగదు, రెండు మొబైల్‌ఫోన్లు, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. పేకాడుతూ పట్టుబడిన వారిలో బ్రాహ్మణపల్లికి చెందిన పస్తం రాంబాబు, కడమంచి వెంకన్న, పస్తం చిన్నలచ్చిరాం, అయోధ్యాపురం గ్రామానికి చెందిన వానరాసి రమేష్‌లు ఉన్నట్లు ఎస్ఐ తెలిపారు.

# జల సంరక్షణకు విస్తృతచర్యలు చేపట్టాలి

**- వనమహోత్సవం లక్ష్యాలు అధిగమించాలి**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జల సంరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టేందుకు నిధులు సమృద్ధిగా ఉన్నాయని, అందుకుగాను తక్షణం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిని వసంత ఆధ్వర్యంలో స్టేషన్ఘన్పూర్ డివిజన్‌లోని గ్రామాలలో జల సంరక్షణ, ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. ముందుగా జల సంరక్షణ కార్యక్రమాల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ఘన్పూర్ డివిజన్లోని విశ్వనాథపురం, రాఘవాపూర్ తానేదారిపల్లి కొత్తపల్లి, తాటికొండ, ఇప్పగూడెం, మీదికొండ, రంగరాయ గూడెం తదితర గ్రామాలలో



కొండలు, గుట్టలు ఉన్న ప్రాంతాలలో జల సంరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టేందుకు నిధులు సమృద్ధిగా ఉన్నాయని, అందుకు తక్షణ చర్యలు తీసుకోవాల న్నారు. అందుకొరకు పట్టిష్టమైన ప్రణాళిక రూపొందించాలని, అటవీశాఖ అధికారుల సహకారం తీసుకోవాలని, ఫాం పాండ్స్, చెక్ డ్యామ్స్, వాటర్ షెడ్స్, రీఛార్జ్ బోర్స్ వంటివి ప్రభుత్వ భూములే కాకుండా ప్రైవేటు భూములలో కూడా చేపట్టవచ్చునన్నారు. ముందుగా రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వ్యవసాయ సాగుకు కావలసిన పరికరాలను అందించాలన్నారు. వ్యవసాయం సేద్యంచేస్తూ, ఉత్పత్తులతో ప్రగతి సాధిస్తున్న రైతులకు మరింత ప్రోత్సాహం అందించేందుకు సంబంధిత పరికరాలను సబ్సిడీపై మంజూరు చేయాలన్నారు కట్టర్స్ , స్ప్రేయర్స్ వంటి యంత్ర పరికరాలు అందించి మరింత ప్రోత్సహించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని సమీక్షిస్తూ క్షేత్రస్థాయిలో సాంకేతిక సమస్యలు పరిష్కరించడం జరిగిందని తెలియజేస్తూ ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా కొనసాగేందుకు సమస్యలు తలెత్తకుండా ఇసుక, ఇటుక, కంకర, మొరం, ఐరన్ వంటి సామాగ్రి ధరలను నియంత్రించడమే కాక లబ్ధిదారులకు అందుబాటులోకి తేవాలని, దానితోపాటు మేస్త్రిల చార్జీలను నియంత్రింప చేస్తూ లబ్ధిదారుల ఇండ్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు సహకరించాలన్నారు. వన మహోత్సవ కార్యక్రమంపై మాట్లాడుతూ వందశాతం మొక్కలు నాటి ప్రగతి సాధించాలన్నారు. ప్రతి మొక్క జియో ట్యాగ్ చేయాలన్నారు. జాతీయ కుటుంబ లబ్ధిపథకం కింద అర్హులైన వారిని ఎంపికచేసి వారికి ఆర్థికంగా చేయూత అందించాలన్నారు స్టేషన్ఘన్పూర్ తాసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ, ఏపీవో ప్రేమయ్య ,పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# పంటల రక్షణ కవచంగా కరోండా పంట

**-జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ శాఖ అధికారి మరియన్న**

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగస్టు8,ప్రభాతవార్త:

పంటలకు రక్షణ కవచంగా అదనపు ఆదాయాన్నిచ్చే మార్కెట్ డిమాండ్ ఉన్న పంట కరోండ(వాక్కయ చెట్టు)పంట అని జిల్లా ఉద్యాన,పట్టుపరిశ్రమ శాఖ అధికారి జీనుగు మరియన్న అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ కరోండ కాయలలో విటమిన్ సి ఖనిజ లవణాలు అయిన ఇనుముతో పాటు అన్ని పోషకాలు సంమృద్ధిగా లభ్యమవుతాయని అన్నారు. ఇది పండుగా మాగ్గిన తర్వాత చెర్రీగా, స్వీట్ పాన్‌లలో చెర్రీని ఉపయోగిస్తారు. పండ్లతోటల చుట్టూ, కూరగాయాల పంటల చుట్టూ రక్షణ కవచంగా సాధారణంగా ఫెన్సింగ్‌కు బదులు ఇది నాటడం వలన ఖర్చు తగ్గి ప్రతి మొక్క నుండి రెండు,మూడు వందల రూపాయల ఆదాయం వస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో కరోండా మొక్కలను పెద్దఎత్తున ఉత్పత్తి చేస్తున్న ఏకైక కేంద్రం జె.వి.ఆర్ ఉద్యాన పరిశోధనా స్థానం మల్యాలలో ఉందన్నారు. దీనిని తెలుగులో వాక్కాయ/కలిమికాయ అని కూడా పిలుస్తుంటారు.



**-మొక్క భౌతిక స్వరూపం:**

ముళ్లతో కూడిన పొదలాంటి చిన్నచెట్టు అని ఇది గుబురుగా శాఖోపశాఖలుగా పెరిగే బహువార్షిక మొక్క. ఇది నీటి ఎద్దడిని తట్టుకొని భారతదేశంలో అన్ని మెట్ట ప్రాంతాల్లో వ్యాపించి పెరిగే ఆకుపచ్చని మొక్క వీటికి మొనతేలిన గట్టి ముళ్లు జతలుగా కలిగి ఉండడం వలన ఈ మొక్కను పొలం చుట్టూ కంచె కొరకు ఉపయోగిస్తారన్నారు.

**-ఉపయోగాలు:** ఈ మొక్కలు దట్టంగా పెరుగుతూ ముళ్లను కలిగి ఉండడం వలన ముఖ్యంగా పండ్ల తోటల చుట్టూ కంచె పంట కొరకు ఉపయోగిస్తారు. ఇవి గాలికి అడ్డగా నిస్సారమైన భూముల పునరుద్ధరణకు, నేల సంరక్షణకు దీని సాగు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆకుల మధ్య ముళ్లు ఉండడం వలన గొర్రెలు, మేకలు, ఆవులు, బర్రెలు, కోతులు ఏ ఇతర జంతువులు కూడా ఈ పళ్లను తినలేవు. విలువ ఆధారిత పదార్థాలైన కరోండా జాం, జెల్లి, స్క్వాష్, సిరప్, పచ్చడి, కరోండా తాండ్ర, వైన్ తయారీలో ఉపయోగిస్తారన్నారు. ఆరోగ్యవంతమైన మొక్కలను ఏక పంటగా కంచె పంట కొరకు 1నుండి 1.5మీటర్లు ఎండలో 30సెం.మీ పొడవు, 30సెం.మి వెడల్పు, లోతు ఉండేటట్లు గుంతలను తీసి వర్షాకాలంలో నాటడం వలన నీటి ఎద్దడికి గురికాకుండా ఉండి మొక్కలు బాగా నిలదొక్కుకుంటాయన్నారు. నాలుగు సంవత్సరాల వయసు కలిగిన మొక్కలు 400-500కాయల దిగుబడిని ఇస్తాయని, 5సంవత్సరాల వయసు ఉన్న చెట్టు 5నుండి7కిలలో కాయల దిగుబడిని ఇస్తుందన్నారు. 2నుండి3కోతలు కోయవచ్చ న్నారు. ఒక కిలో కాయలలో సుమారుగా 250నుండి 270కాయల వరకు తూగుతా యన్నారు. నాటే సమయం ఆసన్నమైనందున ఆసక్తిగల రైతులు మల్యాలలో జెవిఆర్ ఉద్యాన పరిశోధనా కేంద్రంలో మొక్కకి రూ.20చొప్పున చెల్లించి పొందవచ్చున్నారు.

# రాఖీ పండుగొచ్చింది-భలే సందడి తెచ్చింది

**అన్నదమ్ముల కోసం ఆడపడుచుల ఆరాటం**

గూడూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త

పేద, ధనిక భేధం లేకుండా సోదర సోదరీమణుల మధ్య ఉన్న ప్రేమానురాగాలకు, ఆత్మీయ బంధాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా సందడి కనిపించని పల్లె, పట్టణం అంటు ఉండదని చెప్పుకోవడంలో అతిశయోక్తి లేదు. ఆడపడుచులు యేడాది కాలంగా ఎదురు చూసే ఈ పండగ వస్తుందంటేనే రెండుమూడు రోజుల ముందు నుండే ఎక్కడలేని హడావిడి ప్రారంభమవుతుంది. ఎంత దూరమున్నా, ప్రయాణ ప్రయాస ఉన్నా, ఇంకెలాంటి ఇబ్బంది ఉన్నా వీటన్నింటిని అధిగమించి పుట్టినింటికి చేరుకొని తమ సోదరులకు రాఖీ పౌర్ణమి రోజు రాఖీ కట్టే ఆడపడుచుల ఆనందానికి అవధులుండవన్నది అందరికి తెలిసిన విశయమే. ఎంత నిరుపేద కుటుంబమైనా తమ సోదరుడికి



రాఖీ కట్టాలనే తపన ప్రతి ఆడపడచులో కనిపిస్తుంది. ఈ సంవత్సరం కూడా శనివారం రాఖీ పౌర్ణమి వేడుకను పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో సందడి నెలకొంది. తమ సోదరులకు రాఖీ కట్టేందుకు శుక్రవారం ఉదయం నుండే ఆడబిడ్డలు తమ పిల్లాపాపలతో పుట్టినింటికి చేరుకోవడం కనిపించింది. మరోవైపు రాఖీల దుకాణాలు గ్రామాలలోనే కాకుండా గూడూరు మండల కేంద్రంలో కూడా పెద్ద సంఖ్యలో వెలిసాయి. పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో, ప్రధాన రహదారిపై ఇరువైపులా ప్రత్యేకంగా టెంట్లు వేసి రకరకాల రాఖీలు విక్రయిస్తున్నారు. చిన్నపిల్లలు మొదలు పెద్దవారి వరకు ఆడపడుచులు ఈ రాఖీలను ఖరీదు చేసేందుకు పోటీ పడడం కనిపించింది. రాఖీ పౌర్ణమి నేపథ్యంలో శుక్రవారం ఈ మార్గంలో నడిచే ఏ బస్సు చూసినా కిటకిటలాడుతూ కనిపించాయి. రాఖీపౌర్ణమి మరుసటిరోజు ఆదివారం గూడూరుతో పాటు పలు గ్రామాల్లో బోనాల పండుగ కూడా ఉండడంతో ఈసారి రెండు పండుగల సందడి కలిసొచ్చిందని చెప్పుకుం టున్నారు. రాఖీ పండుగ కేవలం కుటుంబాల మధ్యనే కాకుండా అన్ని వర్గాల ప్రజల మధ్య సత్సంబంధాలు మెరుగుపరుస్తుందని కూడా చెపుతారు. పౌరాణిక, సాంస్కృతిక ప్రాధాన్యత కలిగిఉన్న ఈ రాఖీ పండుగను శనివారం ఘనంగా జరుపు కునేందుకు మండలవ్యాప్తంగా సిద్ధమవు తున్నారు. ఇదిలా ఉండగా హిందూరాష్ట్ర సమితి ఆధ్వర్యంలో పలువురు ఆ సంస్థ ప్రతినిధులు గురువారం నుండే పట్టణంలో గడపగడపకు తిరిగి కాషాయ రాఖీలు కట్టే కార్యక్రమం చేపట్టారు.

# విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యం

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-జిల్లాలో "ఫ్రైడే ఫుడ్ విత్ చిల్డ్రెన్"**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో ఆహార పదార్థాల నాణ్యత, మెనూ అమలు పరిస్థితులను స్వయంగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేపట్టిన "ఫ్రైడే ఫుడ్ విత్ చిల్డ్రెన్" కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా, ప్రతి శుక్రవారం ప్రత్యేక అధికారులు వసతి గృహాలను సందర్శించి విద్యార్థులతో సహపంక్తి భోజనం చేస్తున్నారు. భోజన పదార్థాల నాణ్యత, రుచి, మెనూ ప్రకారం వంటవిధానం, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలిస్తున్నారు. విద్యార్థుల నుండి భోజనంపై అభిప్రాయాలు సేకరించి, తక్షణ నవరణ చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచిస్తున్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఈ సందర్భంగా మాట్లాడుతూ..విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పోషకాహారంతో కూడిన నాణ్యమైన భోజనం అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అలాగే వసతి గృహాల నిర్వహణలో ఎటువంటి నిరక్ష్యం జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహణపై అన్ని శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వేడుకలకు వచ్చే అతిథులు కోర్చోడానికి వీలుగా షామియాన, కుర్చీలు, బారికేడింగ్, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై స్టాల్స్ ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, పాఠశాలల విద్యార్థులచే దేశ భక్తికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. శాఖల వారిగా స్టాల్స్ ఏర్పాటు చేయుటకు డిఆర్డీఓకు ఈ నెల 11వ తేదీ వరకు జాబితా ఇవ్వాలని స్పష్టం చేశారు. కార్యక్రమం నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా మినిట్ టు మినిట్ షెడ్యూల్ తయారు చేయాలని తెలిపారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో రాఖి వేడుకలు

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో డిపిఓ స్టాఫ్, ఇతర మహిళా పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌కు రాఖి కట్టి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఇలాంటి సాంప్రదాయ ఉత్సవాలు మన సాంస్కృతిక విలువలను గుర్తుచేస్తాయన్నారు. పోలీస్ వ్యవస్థలో కూడా మానవీయ సంబంధాలు, గౌరవబద్ధమైన పరస్పర సంబందాలు ఎంత ముఖ్యమో ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాలన్నారు. రాఖి కట్టే ప్రతి బంధం ఆడపిల్లలకు రక్షణ కలిగించే ఒక వాగ్ధానంగా మారాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర ఉన్నతాధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం

**మత్తులో యువత.....**

**వైన్స్ లో విచ్చలవిడి రేట్లతో అమ్మకాలు..**

**పర్మినెంట్ రూమ్ లో కనీస వసతులు కరువు.....**

**కనిపించని సంబంధిత అధికారులు....**



*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండ లకేంద్రములో ఉన్న వైన్స్ యజమానులు ఎంఆర్ పీ రేటుకంట్టే 30 రూ అద్నంగా ఛార్జ్ వేస్తూ సిండి కేట్ గా వ్యవహరిస్తూ గ్రామాల్లో బెల్ట్ షాపు యజమానులు దగ్గర 10వెయిల నుండి 20వేయిల వరకు డిపాజిట్ చేసుకొని మద్యాన్ని ఇస్తూ గ్రామాల్లో విచ్చలవిడిగా మద్యాన్ని అమ్ముచు రాత్రి పగలు తేడా లేకుండా విచ్చల విడిగా గ్రామాల్లో బెల్ట్ షాపులు ద్వారా అమ్మకాలు చెయ్యడం వలన యువత మద్యానికి బానిస అయి ప్రజలు యువకులు అస్నాఘిక కార్యకలాపాలకు అలవాటు పడి కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా వెనుకబడు చున్నాయి ఇవన్నీ తెలిసనకూడ ప్రభుత్వ యంత్రాంగం సంబంధిత అధికారులు చొరవ చూ పడ ములో విఫలమయ్యారు అసలు "అప్కారి "శాఖ రాష్ట్రములో పనిచేస్తుందా లేదా అనేది ప్రజల్లో ప్రశ్నార్థకంగా మారింది.. విరణరాయణపూర్. గోపాల్ పూర్ ధామెరా కోతుల నడుమ భావుపేట తిమ్మాపూర్ తదితర గ్రామాల్లో దాదాపు 19గ్రామాల్లో 10 నుండి 15షాపుల వరకు అంటే 300 ల నుండి 400 వరకు గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.మధ్యం జోరుగా విక్ర హిస్తు న్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు మండల మూలోని విరణరాయణ పూర్ లో ఆక్కడ వైన్స్ ను తలపించే విధంగా మధ్యం ఎక్కడ దొరకని వివిధ బ్రాండ్ లు రకా రాక లైన మధ్యం వైన్ లు విస్కీలు బ్రాండెడ్ కు సంబంధిన మధ్యం ఈ గ్రామములో దొరుకు తుందని ప్రజలు ఆరోపణ చెయ్యడం గమనర్వం ....వైన్స్ ల పై ఎక్సేజ్ శాఖ నిరక్ష ్యం..మండలములో విచ్చలవిడిగా గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తుంటే యువత మద్యానికి గంజాయి కి గురైవుతుంటే ఎక్సైజ్ శాఖ అధికారులు పోలీస్ శాఖ మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహర్నిచడం ప్రజలు తపు పడుచున్నారు ఈ వ్యవహార శైలి అధికారుల పనితీరు దిగజరుడుగా వ్యవహరముల కనిపిస్తుందని ప్రజలు యువత ఆరోపిస్తున్నారు ఎది ఏమైనా ఎక్సైజ్ శాఖ పనితీరు ప్రజలు తప్పుపడుచున్నారు..పర్మినెంట్ రూములో అంత గబ్బే .......కల్తీ నూనె . కల్తీ పల్లీలు. ఫ్రిజ్లో ఉంచిన చికెన్ గబ్బు పట్టిన చాపలు. చికెన్ పకోడి.జిగురు పట్టిన శెనగలు...ధానికి మ్నీచిన తడకలు అంచున వాష్ రూమ్స్ ఏరియంత గబ్బే.. పరిస్థితుల్లో ఉన్న ఎల్కతుర్తి లో వైన్స్ పై అధికారులు ఎందుకు దాడులు చెయ్యడం లేదు.అనే ది ప్రశ్న అసలు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ను తొలగించి ఏ శాఖకైనా బాధ్యత అప్పజెప్పినట్లయితే ఆ శాఖ క్రమం తప్పకుండా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రజలు తెలియజేస్తున్నారు.అయోమయంలో ఉన్న ఎక్సైజ్ పనితీరుపై ప్రజలు మండిపడుతున్నారు ... ఇలాంటి పరిస్థితుల్లో ఎక్సైజ్ పై ప్రజలు ఎలాంటి విశ్వాసం లేకుండా ఉన్నప్పటికీ ఒకప్పుడు ఎక్సైజ్ అధికారులు. అంటే విశ్వాసం బయం ఉండేది ప్రస్తుతం అది ఏమి లేదు ఈరోజు విచ్చలవిడిగా మద్యం వ్యాపారం చేస్తుంటే చూసి చూడనట్టుగా పోవడం వారికే చెల్లుతుందని ఈ సందర్భంగా ప్రజలు తెలియజేశారు.. రోడ్డుకు 200 మీటర్ల దూరంలో వైన్సులు ఉండాలని ప్రభుత్వం తెలిపినప్పటికీ ఈరోజు రోడ్డు పక్కనే రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ వైన్స్ కు ఎదురుగా బైకులు కార్లు ఉండడంవల్ల రాకపోకులకు సిద్దిపేట వరంగల్ వెళ్లే పోయే రహదారులలో ఇబ్బందిగా మారింది నడి కొన్ని వైన్సులు ప్రభుత్వానికి విరుద్ధంగా రోడ్డుకు ఇరువైపులా రాకపోకలకు అంతరాయం కలిగిస్తూ ప్రభుత్వానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు ఇలాంటి కార్యక్రమాలను ఎక్సైజ్ శాఖ పరిగణలో కి తీసుకొని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలు మీడియాతో వివరించారు...

## ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుధ్య నిర్వహణ లోపం

*నర్మెట, ఆగస్టు 8 ప్రభాతవార్త :*



ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుధ్య నిర్వహణ లోపంతో గ్రామాల్లో చెత్తాచెదారం పేరుకుపోతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బోట్ల శేఖర్ అన్నారు. మండల బాధ్యులు ప్రజ్ఞాపూర్ నర్సింలు కలిసి శుక్రవారం వెల్దండ గ్రామంలో పర్యటించిన ఆయన వాడవాడలా తిరిగి ప్రజల నుంచి పారిశుధ్యం పట్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మురుగు కాలువల వెంట రహదారుల వెంట చెత్తాచెదారం పిచ్చి మొక్కలు పెరిగిపోవడమే కాకుండా డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా ఉందని అన్నారు. వర్షాలు కురుస్తుండం వలన కాలానుగుణంగా వచ్చే వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నదని, రోడ్ల వెంట పెరిగిన మొక్కలతో విష పురుగుల ఇంట్లోకి వస్తున్నాయని తెలిపారు. ఎంపీడీవో తక్షణం స్పందించి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి గ్రామాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయన వెంట నాయకులు పండుగ రాజారాం , సావిత్రి కొమురయ్య, చంద్రకళ, అనూష, వరలక్ష్మి, బాలామణి, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ ఆలయంలో వరలక్ష్మీ వ్రతం

*తరిగొప్పుల, ఆగష్టు 8 ప్రభాతవార్త :*



శ్రావణమాసం మూడవ శుక్రవారం పురస్కరించుకొని వరలక్ష్మీవ్రతం సందర్భంగా తరిగొప్పుల మండలకేంద్రంలోని స్థానిక శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవ ఆలయంలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా సామూహిక కుంకుమ పూజలను మహిళలు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు చెప్పాలా సతీష్ శర్మ వరలక్ష్మి వ్రత విశిష్ఠతను వివరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అర్జుల కరుణాకర్ రెడ్డి, అరుణ్ రెడ్డి, కాసర భాద రామస్వామి, పూల సత్తయ్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల్లో శ్రావణ శుక్రవార శోభ

*రఘునాథపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి అగుస్టు శ్రావణ శుక్రవారం వరలక్ష్మి పండుగ సందర్భంగా మండలంలోని వివిధ ఆలయాలలో శ్రావణ శోభ సంతరించుకుంది. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. మండలకేంద్రంలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి 15వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ లగిశెట్టి బాలమణి-బిక్షపతి దంపతులు వరలక్ష్మీదేవి ప్రత్యేక పూజలు, అర్చనలు, హోమం నిర్వహించారు. మూడు రోజులపాటు ఆలయంలో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేయడంతోపాటు భక్తులకు ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని లగిశెట్టి బిక్షపతి తెలిపారు. నేడు రాఖీ పౌర్ణమి సందర్భంగా సాంప్రదాయ దుస్తులలో ఆలయానికి రావాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ మహాదేవస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కూరెళ్ళ ఉపేందర్-రేణుక దంపతులు, లగిశెట్టి లింగయ్య దంపతులు, గండె వీరయ్య, గండె రవి, పోకల పోషనాథం, మహాదేవ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు పిండిప్రోలు శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారిపై కల్వర్టు మరమ్మతు పనులు చేయించిన పోలీసులు

*రఘునాథపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త :*

హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిలో గల రఘునాథపల్లి మండలకేంద్రంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా కలిగిన కల్వర్టు మూసి పోవడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో గురువారం రాత్రి అకాల వర్షంతో జాతీయ రహదారిపై భారీగా నీరు చేరడంతో వెంటనే అప్రమత్తమైన పోలీసు సిబ్బంది రాత్రి ఏలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. శుక్రవారం జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏడవెల్లి శ్రీనివాస్ రెడ్డి జెసిబి సహాయంతో కల్వర్టు మరమ్మత్తులు వేగవంతం చేశారు. సీఐ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రానున్న మూడు రోజుల్లో అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున జాతీయ రహదారిపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యగా కల్వర్టు పనులను చేపట్టడం జరిగిందని వారు తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మారుజోడు రాంబాబు మాట్లాడుతూ జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ఈ కల్వర్టుకు ప్రధానంగా గ్రామం నుండి వచ్చే నీరు అధికం కావడంతో అందులో వచ్చే ప్లాస్టిక్ వ్యర్థాలవల్ల ప్రతి సంవత్సరం ఈ కల్వర్టు వద్ద నీరు నిలిచి జాతీయ రహదారికి అంతరాయం కలిగిస్తుందన్నారు. రానున్న రోజుల్లో అధిక వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున పూర్తిస్థాయిలో కల్వర్టును యుద్ధ పాతిపదికన పనులు చేపట్టారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథపల్లి సబ్ ఇన్స్పెక్టర్ దూదిమెట్ల నరేష్ యాదవ్, స్థానిక కార్యదర్శి బాలు, కారోబార్ అజ్మత్,మాజీ వార్డ్ నెంబర్ కడారి చిన్న నాగేష్,శతారాశి నరేష్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పండుగ సాయన్న జయంతి

*రఘునాథపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త :*

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం సాగించిన బహుజన వీరుడు పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రఘునాథపల్లి మండలం కోడూరు గ్రామ ముదిరాజ్ సంఘం యూత్ ఆధ్వర్యంలో పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ముదిరాజ్ సంఘం యూత్ నాయకులు మాట్లాడుతూ పండుగ సాయన్న ముదిరాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. పండుగ సాయన్న సామాజిక న్యాయం కోసం, రాజ్యాధికారంలో బీసీలకు న్యాయమైన వాటా కోసం పోరాటం సాగించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దాసరి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ మడికంటి కర్ణాకర్, మాజీ ఉపసర్పంచ్ దాసరి నర్సింహులు, యూత్ అధ్యక్షులు దాసరి హరీష్, దాసరి సందీప్, మడికంటి శంకర్, దాసరి నవీన్, రాకేష్, రవి, అనీల్, యాకయ్య, అజయ్, కార్తీక్, చంద్రయ్య, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిపై పెట్రోలుపోసి తగులబెట్టిన కొడుకు

**- చికిత్సపొందుతూ తండ్రి మృతి**

*జనగామ టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త :*

ఓ కొడుకు తన తండ్రిపై పెట్రోలు పోసి తగులబెట్టడంతో చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన శుక్రవారం నెలకొంది. సంఘటనకు సంబంధించి జనగామ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ మండలం పెద్ద పహాడ్ గ్రామానికి చెందినటువంటి బోయిని బాలరాజు అనే వ్యక్తి తన తండ్రి బోయిని సిద్దులు తన కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురిచేస్తున్నాడనే నెపంతో తన ఇంటి ముందు గలబైక్ నుండి పెట్రోలు తీసి తండ్రి సిద్దులుపై పోసి తగలబెట్టినట్లు తెలిపారు. దీంతో తీవ్రంగా గాయపడిన సిద్దులుని స్థానికులు జనగామ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా మెరుగైన వైద్యం కొరకు వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ కి తీసుకుని వెళ్ళగా చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపారు. మృతుడి భార్య అయిన బోయిని అనసూయ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు జనగామ పోలీసులు తెలిపారు.